వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం 19, మే 2024 | 16 పేజీలు

# టీఎస్ స్థానంలో టీజీగా మార్పు

16 పేజీలో



**అధికారులకు ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్ భవేష్ మిశ్రా**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

పి.ఎస్.యు, ప్రభుత్వ రంగ సంస్థలు, ఏజన్సీలు పేర్లులో టిఎస్ బదులుగా టిజిగా మార్చాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట అబ్రియేషన్స్ సూచించే టిఎస్ స్థానంలో టిజిని వినియోగించేందుకు కేంద్రం అనుమతిస్తూ గెజిట్ జారీ చేసినట్లు తెలిపారు. మార్చి నెలలో వాహనాలు రిజిస్ట్రేషన్ కు సంబంధించిన అనుమతులు రాగా, తాజాగా అన్ని ప్రభుత్వ వ్యవహారాల్లో టిఎస్ కు బదులుగా టిజిని వినియోగించేందుకు అనుమతి జారీ చేసినట్లు





- ఆదేశాలు జారీ చేసిన ప్రభుత్వం
- అకుట్ ఫిర్యాదుపై స్పందించిన విద్యాశాఖ

# కేయూ వీసీపై విజిలెన్స్ విచారణ

9 పేజీలో

*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :*

గత మూడేళ్లలో కాకతీయ యూనివర్శిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ తాటికొండ రమేష్ అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని అసోసియేషన్ ఆఫ్ కాకతీయ యూని వర్సిటీ టీచర్ల సంఘం(అకుట్) ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాష్ట్ర ప్రభుత్వం శనివారం విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేసింది. జనవరిలో సీఎం రేవం త్‌రెడ్డికి, విద్యాశాఖ కార్యదర్శికి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం విజిలెన్స్ విచారణకు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

**అనేక అక్రమాలకు పాల్పడ్డారు..**

వీసీ తాటికొండ రమేష్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ అనేక అక్రమాలకు పాల్పడ్డారని ఈ సందర్భంగా అకూట్ కార్యదర్శి మామిడాల ఇస్తారి ఒక ప్రకటన విడుదల చేశారు. వీసీ రమేష్ అక్రమాలకు పాల్పడ్డారని అనేక సార్లు గతంలో కేయూ పాలకమండలికి ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని పేర్కొన్నారు. వారు స్పందించక పోవడంతో చివరకు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందని తెలిపారు. యూజీసీ నిబంధనలను తుంగలో తొక్కి 16 మంది ఫ్యాకల్టీను అడ్జంట్ ఫ్యాకల్టీగా నియమించి నెలకు రూ.8 లక్షల ప్రభుత్వ ఖజనాకు గండ కొట్టారని ఆరోపించారు. కేయూలో భూ ఆక్రమణకు పాల్పడి ఇల్లు నిర్మించుకున్న ఏఆర్ పెండ్లి అశోక్‌బాబును ల్యాండ్ కమిటీ తొలగించినా కూడా ఇప్పటి వరకు అతడిపై చర్యలు తీసుకోలేదని ఫిర్యాదులు పేర్కొన్నారు.

**అక్రమ ప్రమోషన్..**

రిటైర్ ఆయ్యే ఒక రోజు ముందు అక్రమంగా వీసీ రమేష్, అప్పటి రిజిస్టార్ శ్రీనివాస్‌లు అక్రమ ప్రమోషన్లకు పాల్పడ్డారని, వీసీ సీనియర్ ప్రొఫెసర్ ప్రమోషన్‌కు సంబంధించిన ప్రొసీడింగ్స్ పూర్తి పాలక మండలి ఆమోదం లేదని, ఈ నియామకం



9 పేజీలో

# గ్రూప్-1 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ మహేందర్‌రెడ్డి**

*మహబూబాబాద్, ప్రభాతవార్త*

త్వరలో జరుగబోయే గ్రూప్-1 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ మహేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన మాట్లాడుతూ జూన్ 9న జరిగే గ్రూప్-1 పరీక్షలు ప్రశాంత మైన వాతా వరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అభ్యర్థులు ఇబ్బంది పడకుండా తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష పాదర్శకంగా జరిగేలా

# జోరుగా బ్లాక్ మద్యం దందా

2 లో..



- బీర్లకు పెరిగిన డిమాండ్
- బ్లాక్‌లో బీర్లు, మద్యం ప్రియుల జేబులకు చిల్లు
- పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

*బచ్చన్నపేట, ప్రభాతవార్త :*

రాష్ట్రంలో ఉన్న బీర్ల కొరతను అదునుగా భావించి బ్లాక్ మార్కెట్ ముఠా అధిక ధరలకు విక్రయించి క్యాష్ చేసు కుంటు న్నారని ప్రజలు ఆరోపస్తున్నారు. మండల కేంద్రంలో మూడు వైన్స్ షాపులు ఉన్నప్పటికీ బీర్ల కొరత తీవ్రంగా ఉందని వారు వాపో తున్నారు. ఇలా వచ్చిన స్టాక్ అలా వెంటనే ఖాళీ అయి పోతుండడంతో మందుబాబులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అయితే వైన్స్‌లో నిల్వ

# పార్ట్‌టైమ్ అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి



2 లో..

**కేయూలో నాలుగు రోజులుగా ఆందోళన**

**కాంట్రాక్ట్ అధ్యాపకులుగా మార్పు చేయాలని డిమాండ్**

**వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :** కాకతీయ యూనివర్శిటీలో పార్ట్‌టైమ్ అధ్యాపకులుగా పనిచేస్తున్న సమస్యలు పరిష్క రించాలని నాలుగు రోజులుగా ఆందోళన చేస్తున్నారు. ముఖ్యంగా కేయూలో పనిచేస్తున్న 120 మంది పార్ట్‌టైమ్ అధ్యాప కులను కాంట్రాక్ట్ అధ్యాపకులుగా మార్పు చేయాలని డిమాండ్ చేస్తూ నాలుగు రోజులుగా వర్సిటీ పార్ట్‌టైమ్ అధ్యా పకులు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తుంది. పార్ట్ టైమ్ అధ్యాపకులుగా పనిచేయడం వల్ల కేవలం 180 రోజులకు మాత్రమే వేతనాలు

# ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద నిరంతర నిఘా

- ఈవీఎంలను భద్రపరచిన స్ట్రాంగ్ రూముల తనిఖీ
- రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

*వరంగల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*

జిల్లాలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ ప్రక్రియను

9లో

# జోరుగా బ్లాక్ మద్యం దందా

మొదటి పేజీ తరువాయి :

నిల్వ ఉండాల్సిన బీర్ల కాటన్‌లు స్టాక్ వచ్చిన వెంటనే కాటన్లకు కాటన్లు కొనుక్కొని వెళ్లి బెల్టుషాపులు, బ్లాక్ మార్కెట్ ముఠా స్టోర్ చేసుకొని అడ్డగోలు రేట్లకు విక్రయించి క్యాష్ చేసుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువిరుస్తున్నాయి. వీరికి షాపు యజమానుల సహకారం లేకపోలేదని మందుబాబులు ఆరోపిస్తున్నారు. ఎండ తీవ్రత పెరిగిపోవడంతో బీర్లకు డిమాండ్ బాగా పెరిగిన విషయం విధితమే. వైన్స్ షాపుల్లో వచ్చిన సరుకు వచ్చింది వచ్చినట్టే ఖాళీ అవుతుండడంతో ఉన్న అరకొర బ్రాండ్ల బీర్లు సైతం కూల్ లేకపోవడంతో మద్యం ప్రియులు బ్లాక్ మార్కెట్‌ను ఆశ్రయిస్తున్నారు. బీర్లు దొరకడమే గొప్ప అని భావించిన మందుబాబులు ఎమ్మార్పీ రేటుకన్నా వందరూపాయలు ఎక్కువ అయినా కూడా కొనుక్కొని తాగేస్తున్నారు. దీంతో ఇటు వైన్‌షాపులకు ఆదాయం, అటు బ్లాక్ మార్కెట్‌కు ఆదాయం వెరసి మందుబాబుల జేబులకు చిల్లుపడుతుందనే విషయంలో ఎలాంటి సందేహం లేదని సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నడూ లేనంతగా ఉన్న ఈ కొరతను అధిగమించాలంటే స్టాక్ వచ్చిన వెంటనే వైన్స్ షాపుల్లోకి వచ్చిన



బీర్లను ఎక్కువ మొత్తంలో బయటి వారికి విక్రయించవద్దని మద్యం ప్రియులు అధికారులను కోరుతున్నారు. మండలకేంద్రంలో నడుస్తున్న బీర్ల బ్లాక్ దందాపై ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు ఓ కన్నేసి బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్న వ్యాపారులపై కఠినచర్యలు తీసుకోవాలని మద్యం ప్రియులు సంబంధిత ఎక్సైజ్ అధికారులను కోరుతున్నారు.

# పార్ట్‌టైమ్ అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి :

పొందుతున్నామని సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వై.రాంబాబు, నరేందర్‌నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా కేయూలో మాత్రమే వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని ఆరోపించారు.



అలాగే కేయూ వీసీగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పార్ట్‌టైమ్ అధ్యాపకుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. తీర వీసీ పదవీ ముగుస్తున్నా కూడా ఆయన దాటవేస్తూ కాంట్రాక్ట్ అధ్యాపకులుగా మార్పు చేయలేమని తప్పించుకుంటున్నారని వారు ఆరోపించారు. అయితే ఈ విషయమై విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్ర వెంకటేశంను సంప్రదిస్తే యూనివర్సిటీ నిర్ణయం తీసుకొని ప్రభుత్వానికి నివేదిక పంపిస్తే ఆపేది లేదని ఆయన స్పష్టం చేశారని తెలిపారు. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించాలని వారు వేడుకుంటున్నారు. నాలుగు రోజులుగా ఆందోళన చేస్తున్న పార్ట్‌టైమ్ అధ్యాపకులు ఒక్క రోజు రాత్రి రిజిస్ట్రార్ చాంబర్‌లో నిద్రించి నిరసన సైతం వ్యక్తం చేశారు.



**ఎమ్మెల్యే నాయిని హామీ..**

పార్ట్‌టైమ్ అధ్యాపకుల ఆందోళన నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మూడో రోజు శుక్రవారం రాత్రి కేయూకు వచ్చారు. వారి సమస్యలు తెలుసుకుని వెంటనే రిజిస్ట్రార్ మల్లారెడ్డిని పిలిపించారు. సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఖచ్చితమైన హామీ ఇవ్వకపోవడం శనివారం కూడా వారు ఆందోళన చేశారు.



# కాంగ్రెస్ పార్టీకి రైతుల ఉసురు తగులుతుంది

**తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి**

**వడ్ల కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం**

**క్వింటాలుకు రూ.500బోనస్ ఏమైంది**

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**మానకొండూర్, ప్రభాతవార్త :**

రైతులు ఆరుగాలంపాటు కష్టపడి పండించిన పంటను కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయడంతో వర్షానికి ధాన్యం తడిసి రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీకి రైతుల ఉసురు తప్పకుండా తగులుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. మానకొండూర్‌లోని మార్కెట్‌యార్డులో తడిసిన ధాన్యాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి శనివారం పరిశీలించి, రైతులు ఆందోళన చెందవద్దని బీజేపీ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్ల కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు, వడ్లు కొనుగోలు చేయకుండా కాలయాపన చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ఏఒక్క రైతుకు కూడా టార్పాలిన్ కవర్లు అందించకపోవడంతో ధాన్యం తడిచిందన్నారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే ఎలాంటి కోతలు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ పాలన లాగానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా రైతుల నోట్లో మట్టి కొడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు క్వింటాలుకు 500బోనస్ ఇస్తామన్నారు. ఇచ్చిన మాట ఏమైందన్నారు. రైతులకు 2లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు భాస్కరచారి, జిల్లా కార్యవర్గ సభ్యుడు అప్పని తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శులు కత్తి ప్రభాకర్‌గౌడ్, సొన్నాకుల శ్రీనివాస్, జిల్లెల రాజమౌళి, పెండ్యాల కొంరయ్య, మండల ఉపాధ్యక్షుడు వుషకోయిల రమేష్, పోచంపల్లి శ్రీనివాస్, ఎదులపురం అశ్విన్‌తేజ, వెల్మరెడ్డి రాజేందర్‌రెడ్డి, కోశాధికారి మీస రమణయ్య, మార్కొండ రమేష్‌పటేల్, బాషబోయిన ప్రదీప్‌యాదవ్, ఆరెల్లి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమ కేసులను ఎత్తివేయాలని సిఎంను కోరిన వెన్న రాజమల్లయ్య

**చొప్పదండి ప్రభాతవార్త:**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు సీనియర్ వైస్ చైర్మెన్ వెన్న రాజమల్లయ్య కలిసి తెలంగాణ ఉద్యమ కాలంలో ప్రజలపై నమోదైన కేసులను రద్దు చేయాలని విన్నవించారు. తెలంగాణ సాధించి పది సంవత్సరాలు అవుతున్న సందర్భంగా జూన్ 2న ప్రజలపై నమోదైన కేసులను ఉపసంహరించుకునేలా తగు చర్యలు చెపట్టాలని ముఖ్యమంత్రిని కోరారు. అలాగే తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ పేరున సోనియాగాంధీ ఫెలోషిప్ స్కీమును పిజి, ఎంఫిల్, పి.హెచ్.డి. పరిశోధకులకు వర్తింపచేసేలా పథకాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. తెలంగాణ ఇచ్చిన ఘనత సోనియాగాంధీకి కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని అన్నారు.

# ఘనంగా కన్యకా పరమేశ్వరి జన్మదిన వేడుకలు

**చొప్పదండి ప్రభాతవార్త:**



పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో మండల ఆర్యవైశ్య సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో అమ్మవారి జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. పట్టణం, మండలంలోని ఆర్యవైశ్య మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజ కార్యాక్రమాలను నిర్వహించి అమ్మవారికి ఒడిబియ్యాన్ని సమర్పించారు. పూజ కార్యక్రమాల అనంతరం అన్నప్రసాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘాల సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

# గడువు లోపు స్కూల్ యూనిఫామ్‌లు పూర్తిచేయాలి

**అడిషనల్ డీఆర్‌డీఓ శ్రీనివాస్**

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** మహిళా సంఘాలకు తలపెట్టిన స్కూల్ యూనిఫామ్ కుట్టడాలు గడువులోపు పూర్తి చేయాలని జిల్లా అడిషనల్ డీఆర్‌డీఓ శ్రీనివాస్ కోరారు. శనివారం గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రాలలోని కుట్టుమిషన్ కేంద్రాలను సందర్శించారు. జూన్ 5లోపు మహిళా సంఘాలకు విధిగా ఇచ్చిన స్కూల్ యూనిఫామ్ కుట్టడాలు పూర్తిచేయాలన్నారు. వారికి కావల్సిన సూచనలు సలహాలు ఇవ్వడంతో పాటు నాణ్యత పరమైన విషయాలలో తీసుకోవల్సిన పలు అంశాలను వారికి వివరించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహిస్తున్న ఇట్టి కార్యక్రమాన్ని అనుకున్న విధంగా అనుకున్న సమయంలో పూర్తి చేయాలని సూచించారు. వారికి కావల్సిన కటింగ్ మిషన్లు అవసరం మేరకు కొనుగోలు చేసి వినియోగంలోని తీసుకరావాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీపీఎం సుధారాణి, ఏపీఎం సుదర్శన్, మహిళా సమైక్య సీసీ వణితలతో పాటువలువురు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయాలి

### గిరిజన సంక్షేమ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనావత్ మహేష్ నాయక్

*ములుగు, మే 18, ప్రభాతవార్త :*

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మేధావులు ఆలోచించి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని గిరిజన సంక్షేమ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు నూనావత్ మహేష్ నాయక్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27న జరగబోయే వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మేధావులు తమ ఓటును సరియైన వ్యక్తులకు వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీగా బరిలో నిలిచిన నైతిక విలువలతో కూడిన వ్యక్తులను ఎన్నుకోవాలని ఆయన సూచించారు. ఎన్నో ఏళ్లుగా చాలా మంది పట్టభద్రులు చదివి ఉన్నప్పటికీ ఇప్పటి వరకు వారి సమస్యలను ఏ నాయకుడు పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన ఆవేదన



చెందారు. నిబద్ధతతో నిస్వార్థ రాజకీయ నాయకుడు ఎవరైనా సరే పోటీలో ఉంటే వారికే తమ ఓటను వేయాలని అన్నారు. నిరుద్యోగులుగా పట్టభద్రులందరూ సరైన నాయకుడిని ఎన్నుకోవాలని, అందులో భాగంగానే తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి వారి సమస్యల పరిష్కారం దిశగా ఆలోచన చేయాలని మహేష్ నాయక్ తెలిపారు.

# బాండ్ కల్టివేషన్ ద్వారా విత్తనోత్పత్తి

### అధికారుల సూచనలతో విత్తన ఉత్పత్తి
### వ్యవసాయాధికారుల సలహాలతో గిట్టుబాటు
### ఆర్థికంగా బలోపేతమవుతున్న నిరుపేద రైతులు
### విత్తన కంపెనీలతో రైతులు అగ్రిమెంట్ చేసుకోవాలి
### ములుగు జిల్లా వ్యవసాయాధికారి విజయ చంద్ర



*ములుగు, మే 18, ప్రభాతవార్త :*

విత్తన ఉత్పత్తి కంపెనీలతో కలిసి బాండ్ (అగ్రిమెంట్) కల్టివేషన్ చేసే రైతులు అత్యంత జాగ్రత్తతో వ్యవహరించాలని ములుగు జిల్లా వ్యవసాయాధికారి విజయ చంద్ర రైతులకు తెలిపారు. ములుగు జిల్లాలోని ములుగు మండలం, వెంకటాపూర్‌లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను



ఎంఏఓలు సంతోష్, కళ్యాణి లతో కలిసి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు వానాకాలం 2024 సీజన్‌లో బాండ్ కల్టివేషన్ ద్వారా విత్తన ఉత్పత్తి చేసే రైతులు సంబంధిత ప్రైవేటు కంపెనీలతో అగ్రిమెంట్ తప్పనిసరిగా చేసుకోవాలని తెలిపారు. చేసుకున్న అగ్రిమెంట్‌ను పంట కాలం అయిపోయే వరకు రైతులు భద్రపరచుకోవాలని సూచించారు. విత్తనాలు సాగుచేసే రైతులు తప్పని సరిగా లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే కొనుగోలు చేసి రసీదు తీసుకోవాలని, అట్టి రసీదును పంట కాలం ముగిసే వరకు భద్రంగా ఉంచుకోవాలని అన్నారు. రైతులు కంపెనీల లేబుల్‌లు లేకుండా విడి (లూసు) విత్తనాలు కొనకూడదని తెలిపారు. విడి లేబుల్ లేని విత్తనాలు కొని మోసపోకూడదని పేర్కొన్నారు. రైతులు పత్తి విత్తనాలు ఇప్పుడే తొందరపడి విత్తుకోరాదని, సరైన వర్షాపాతం నమోదు అయిన తరువాతనే భూమిలో ఉన్న ఉష్ణోగ్రత తగ్గిన తరువాతనే విత్తుకుంటే మంచిగా మొలక శాతం పెరుగుతుందని, మొక్క ఆరోగ్యంగా ఉంటుందని వివరించారు. అలాగే రైతులు ఎట్టి పరిస్థితిలో పొడి దుక్కిలో విత్తనాలు విత్తుకోవద్దని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా ఇంచార్జీలతో సిఎం మిలాకత్

### కృతజ్ఞతలు తెలిపిన దూడపాక అరవింద్

*ములుగు, మే 18, ప్రభాతవార్త :*

హైదరాబాద్ మాదాపూర్ లోని దాస్పల్లి హోటల్‌లో ఏర్పాటైన టిపిసిసి సోషల్ మీడియా కో ఆర్డినేటర్ టీం మీట్ విత్ సిఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు పంచాయతీ రాజ్ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు డా. దనసరి అనసూయ ఆదేశం మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు సమావేశానికి ములుగు జిల్లా నుండ జిల్లా కో ఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు ఆధ్వర్యంలో ములుగు జిల్లాలోని మండలాల కో ఆర్డినేటర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. భూపాలపల్లి మండలం, ములుగు నియోజకవర్గంలోని గుర్రంపేట గ్రామానికి చెందిన వెంకటాపూర్ మండల కో ఆర్డినేటర్ దూడపాక అరవింద్ పాల్గొన్నారు. ఈ సమావేశానికి ఏప్రిల్ 26 న జరిగిన సోషల్ మీడియా వారియర్స్ సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడానికి ముఖ్య పాత్ర పోషించిన సోషల్ మీడియా అని ప్రసంగించిన మే 16 మీ అందరినీ కలుస్తాను అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర మఖ్యమంత్రి కలిశారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



రానున్న రోజుల్లో సోషల్ మిడియా ఇంచార్జీలు మరింత కష్టపడాలని సూచించారు. నన్ను ఎంతగానో ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున అరవింద్ కృతజ్ఞతలు తెలిపారు.




# మృతుడి కుటుంబానికి మాజీ ఎంపిపి సాయం



*గూడూరు, మే 18, ప్రభాతవార్త*

ఈనెల 16న రాత్రి రైలు ప్రమాదంలో మృతి చెందిన గూడూరు శివారు కలకత్తతండాకు చెందిన యువకుడు వాంకుడోతు విక్రం కుటుంబ సభ్యులను మాజీ ఎంపిపి, గూడూరు మాజీ సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్ శనివారం పరామర్శించారు. మాజీ వార్డు సభ్యురాలు వాంకుడోతు నీల, దేవేందర్ దంపతుల కుమారుడైన విక్రం మృతి పట్ల ఆయన తన దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు. మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. బోరున విలపిస్తున్న విక్రం తల్లి దండ్రులు, కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.5 వేలు ఆర్థికసాయమందించారు. ఇదిలా ఉండగా తండావాసుల కన్నీటి వీడ్కోలు మధ్య శనివారం విక్రం అంత్యక్రియలు నిర్వహించారు.

## ఎప్‌సెట్‌లో కస్తూర్బా విద్యార్థినుల ప్రతిభ

*గూడూరు, మే 18, ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన ఇఎపిసిఇటి-2024 పోటీ పరీక్షలకు హాజరైన మండలంలోని బ్రాహ్మణపల్లి కస్తూర్బా బాలికల గురుకుల కళాశాలకు చెందిన విద్యార్థినులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కళాశాల నుండి 14 మంది విద్యార్థినులు ప్రవేశ పరీక్షకు హాజరు కాగా అందరికందరు ఉత్తీర్ణత సాధించినట్లు కస్తూర్బా ప్రత్యేకాధికారి సునిత ప్రకటించారు. ఉత్తీర్ణత సాధించిన వారిలో ప్రియ, వైష్ణవి, నికిత, సంధ్య, నాగేశ్వరి, సుస్మిత, ప్రసన్న, నందిని, వైష్ణవి, స్ఫూర్తి, దీపిక, స్రవంతి, శాలినీలు ఉన్నారని తెలిపారు.

## ఎలక్షన్ మేనేజ్‌మెంట్ కమిటి కోఆర్డినేటర్‌గా స్వామి

*గూడూరు, మే 18, ప్రభాతవార్త*

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మానుకోట పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలో ఎలక్షన్ మేనేజ్‌మెంట్ కమిటీ కోఆర్డినేటర్‌గా మరో మారు గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామిని నియమిస్తూ కమిటీ కన్వీనర్ కపిల్‌వాయి దిలీప్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేసారు. ఈమేరకు సదరు లేఖను శనివారం అందుకున్న కత్తి స్వామి ఈ విషయాన్ని స్థానిక విలేకరులకు తెలిపారు. నల్గొండ, ఖమ్మం, వరంగల్ గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీలో ఉన్న నవీన్‌కుమార్ (తీన్మార్ మల్లన్న)కు మానుకోట పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఎక్కువ మొత్తంలో పట్టభద్రుల ఓట్లు వేయించే విధంగా కృషి చేయాలని దిలీప్‌కుమార్ ఈ లేఖలో పేర్కొన్నట్లు కత్తి స్వామి తెలిపారు.

## ఉరివేసుకొని వివాహిత ఆత్మహత్య

*పర్వతగిరి, మే 18, ప్రభాతవార్త*

ఉరివేసుకొని వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని అన్నారంలో శనివారం చేసుకుంది. పోలీసులకు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన వసంత(22) భర్త మల్లం శ్రీకాంత్ వేరే అమ్మాయితో వివాహేతర సంబందం కొనసాగించగా దీనిపై ప్రశ్నించిన వసంతను శ్రీకాంత్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులు మానసికంగా వేదించడంతో ఇది భరించలేని వసంత చున్నీతో ఫ్యాన్‌కు ఉరివేసుకొని శనివారం మధ్యాహ్నం మృతిచెందినట్లు మృతురాలి తండ్రి గూబ వెంకటయ్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలి

**-పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేల సహాయం అందించాలి**

**-మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి**

*గణపురం, మే 18, ప్రభాతవార్త*

అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేల ఆర్థిక సహాయం అందించాలని, కలాల్లో తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా తక్షణమే కొనుగోలు చేయాలని గణపురం మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి అన్నారు. రైతులు ఆరుగాలం కష్టం చేసి పండించిన పంట అకాల వర్షాలతో నీట మునిగి రైతు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు



మనోధైర్యం ఇవ్వాలని, అలవికానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులను పట్టించు కోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా, ప్రభుత్వం దిగివచ్చి రైతులను ఆదుకోవాలని పూర్ణచంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు.




## ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి

**-ఆర్యవైశ్య సంఘం మరియు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో**

*మల్హర్‌రావు, మే 18, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచెర్ల లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం మరియు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కుక్కడపు అశోక్, వొళ్ళాల నాగరాజు, వొళ్ళల రమేష్, వొళ్ళల వరప్రసాద్, రేపాల ధనంజయ్, రేపాల హరీష్, కుక్కడపు సత్తన్న, భాస్కర్, శివ తదితరులు పాల్గొన్నారు.

## అదనపు పౌర సంబంధాల అధికారిగా పూర్తి బాధ్యతలు పొందిన వెంకటరమణ

*భద్రాచలం, ప్రభాతవార్త :*



సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలోని అదనపు పౌర సంబంధాల అధికారిగా జీ.వెంకటరమణ పూర్తి అదనపు బాధ్యతలను పొందారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను సమాచార పౌర సంబంధాల శాఖ హైద్రాబాద్ కమీషనర్ నుంచి ఉత్వర్వులు శనివారం జారీ అవ్వడంతో బాధ్యతలను అప్పగించడం జరిగిందని జిల్లా పౌరసంబంధాల అధికారి శీలం శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. సదరు అభ్యర్థి 1991వ సంవత్సరంలో జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం ఆదిలాబాద్‌లో తన ఉద్యోగ ప్రస్థానం ప్రారంభమైందని, 1999వ సంవత్సరంలో ఐటిడిఏ ఉటూర్నులోని సహాయ ప్రాజెక్టు అధికారి కార్యాలయంలో ప్రచార సహాయకులుగా బదిలీపై 2013వ సంవత్సరంలో అదనపు పౌర సంబంధాల అధికారి కార్యాలయం భద్రాచలంకు బదిలీపై వచ్చి, 2016 అక్టోబర్ 11న కొత్త జిల్లాలు ఏర్పడినప్పుడు ఆర్డర్ టూ సర్వేపై నూతనంగా ఏర్పడిన నిర్మల్ జిల్లాకు వెళ్ళి విధులు నిర్వహిస్తూ, ఏపీఎస్/ఏపీఆర్‌వోగా పదోన్నతిపై వనపర్తి జిల్లాకు వెళ్ళడం జరిగిందని, సంవత్సరం మీద ఆరు నెలలు పనిచేసిన తరువాత ఓడిపై అదనపు పౌర సంబందాల అధికారి కార్యాలయం భద్రాచలంలో విధులు నిర్వహించి, అదనపు పౌర సంబంధిత అధికారిగా పదోన్నతిపై ఫిబ్రవరి 2021న సిరిసిల్ల జిల్లాకు వెళ్ళి విధులు నిర్వహించి, తిరిగి ఓడిపై అదనపు పౌర సంబందాల అధికారి కార్యాలయం భద్రాచలంకు రావడం జరిగిందని, ఇప్పుడు పూర్తి స్థాయి అదనపు బాధ్యతలు తీసుకుని విధులు నిర్వహిస్తాడని ఆయన అన్నారు.

## భద్రాచలం స్పెషల్ జైలును తనిఖీ చేసిన జిల్లా న్యాయమూర్తి వసంత్‌పాటిల్

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

భద్రాచలం స్పెషల్ సబ్‌జైల్‌ను డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ కొత్తగూడెం చైర్మన్ (డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జీ) వసంత్‌పాటిల్ శనివారం తనిఖీ చేశారు. స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ హైద్రాబాద్ వారి ఆదేశానుసారం తనిఖీకు వచ్చినకు న్యాయమూర్తికు సబ్‌జైలు సూపరిండెంట్ జిడుగు ఉపేందర్ పుష్పగుచ్ఛ అందజేసి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. సిబ్బంది పోలీసు గౌరవ వందనం చేశారు. జైలులోకి ప్రవేశించి జైలు యొక్క పరిసరాలు, ఖైదీలకు ఉన్న వసతి, భోజనం సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. లీగల్ ఎయిడ్ లాయర్‌ను పెట్టుకునే సౌకర్యం గురించి వివరించారు. జైలులోని ఖైదీలకు అందుతున్న సౌకర్యాలు, వారిపై ఉన్న పర్యవేక్షణ పట్ల న్యాయమూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా న్యాయమూర్తి వసంత్‌పాటిల్ వెంట భద్రాచలం కోర్టు ఇంచార్జ్ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి కే.సూరిరెడ్డి ఉన్నారు.



## ఘనంగా బ్రహ్మంగారి ఆరాధన మహోత్సవ వేడుకలు

*రేగొండ, మే 18, ప్రభాతవార్త*



మండలంలోని రంగయ్యపల్లి గ్రామంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ, విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో బ్రహ్మంగారి ఆలయం వద్ద వేద పండితుల నడుమ వేద పద్యాలతో ఆరాధన మహోత్సవం యజ్ఞ పూజలు, హోమాలు కాల్చుట, నిర్వహించారు. సంఘ సభ్యులు, విశ్వబ్రాహ్మణ కులస్తులు, గ్రామస్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ప్రతి సంవత్సరం, జయంతి వేడుకలు జరుపుతారు. బ్రహ్మం గారి ఆలయం వద్ద నుంచి డప్పు చప్పులతో మంగళహారతులతో విశ్వబ్రాహ్మణులు పోచమ్మ దేవాలయం, భూలక్ష్మికి, హనుమాన్ దేవాలయానికి, నీళ్ల పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకునే ఈ ఆలయానికి ప్రభుత్వం గుర్తించి స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పది లక్షల రూపాయలు ఇచ్చి ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని విశ్వబ్రాహ్మణ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు శృంగారం వెంకటేశ్వర్లు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు రమేష్, మండల అధ్యక్షులు లక్ష్మణమూర్తి, బిక్షపతి, విష్ణుమూర్తి, గురుమూర్తి, దేవేందర్, వేణు, సమ్మయ్య సంతోష్, రాజు, అంజి, సూర్యం, రవి, రాజయ్య, మల్లయ్య, లింగమూర్తి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులను నిండా ముంచిన కేసిఆర్ ప్రభుత్వం

**కాంగ్రెస్ ఎంఎల్‌సి అభ్యర్థి తీన్మార్ మల్లన్న**

*భూపాలపల్లి, మే18, ప్రభాతవార్త*

పదేళ్ల పాటు అధికారంలో కొనసాగిన కేసిఆర్ ప్రభుత్వం నిరుద్యోగులను నిండా ముంచిందని నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల నియోజక వర్గ కాంగ్రేస్ పార్టీ ఎంఎల్‌సి అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఆరోపించారు. శనివారం సాయంత్రం భూపాలపల్లి పట్టణంలోని కాంగ్రేస్ కార్యాలయంలో నిర్వహించిన పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల సన్నాహక సమావేశంలో భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావుతో కలసి మాట్లాడారు. రూ. 16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో కేసిఆర్ ప్రభుత్వం ప్రభుత్వం ఏర్పాటు చేస్తే 6 లక్షల కోట్ల అప్పులు మిగిల్చారని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టేందుకు కాంగ్రేస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు. అధికారంలోకి రాలేదనే కారణంతో కేసిఆర్, కేటిఆర్‌లు ఏం మాట్లాడుతున్నారో అర్థం కావటం లేదని, నిరుద్యోగుల పక్షాన పోరాడినందుకు జైలుకు పంపారని, కానీ కవిత



లిక్కర్ స్కాంలో జైలుకు వెళ్లి తెలంగాణ ఆడబిడ్డలకు తలవంపులు తెచ్చిందన్నారు. 2021లో పట్టభద్రులు నమ్మకంతో పల్లాకు ఎంఎల్‌సి పదవి ఇస్తే నట్టేట ముంచిపోయిందునే ఈ ఎంఎల్‌సి ఉప ఎన్నిక వచ్చిందని గుర్తు చేశారు. తిరిగి ఏ ముఖం పెట్టుకొని బిఆర్ఎస్ నేతలు ఎంఎల్‌సి ఎన్నికల్లో ఓటు అడుగుతారని ప్రశ్నించారు. ఎంఎల్‌సి ఎన్నికల్లో తనను గెలిపిస్తే కాంగ్రేస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు జాబ్ క్యాలండర్ విడుదలకు కృషి చేస్తామని, 2 లక్షల ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేస్తామని అన్నారు. సీపీఎస్ స్థానంలో ఓపీఎస్ అమలుకు కృషి చేస్తామని, 317 జీవో ద్వారా ఉద్యోగులకు ఇబ్బందులు కలిగాయని వాటిని సరి చేస్తామని పేర్కొన్నారు. కేసిఆర్ పదేళ్ల పాలనలో ఉద్యోగులు, నిరుద్యోగులను పట్టించుకోలేదన్నారు. ఉద్యోగులకు బిఆర్ఎస్ పాలనలో జీతాలు ఎప్పుడు వస్తాయే తెలియని పరిస్థితి ఉండేదని, కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రేవంత్‌రెడ్డి సర్కార్ ప్రతి నెల 1న జీతాలు ఇస్తున్నారని అన్నారు. కేటిఆర్ మాయ మాటలు చెప్పి అబద్దపు ప్రచారం చేసి ఓడించాలని కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. పట్టభద్రుల ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని తీన్మార్ మల్లన్న కోరారు. అనంతరం ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ ప్రజల తరపున ప్రశ్నించే వ్యక్తి తీన్మార్ మల్లన్నను ఎంఎల్‌సి ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు చల్లూరి మదు, ముకిరాల మదువంశీకృష్ణ, పిప్పాల రాజేందర్, ఇస్లావత్ దేవన్, బుర్ర కోంరయ్య తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పి సిఈఓ గా డిఆర్డిఓ నరేష్

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

జడ్పి సీఈఓ విజయలక్ష్మి ఈ నెల 16వ తేది నుండి 30వ తేది వరకు మెడికల్ సెలవుపై వెళ్లినందున డిఆర్డీఓ నరేష్ కు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు శనివారం నరేష్ జడ్పి సీఈఓగా భాధ్యతలు చేపట్టారు. విజయలక్ష్మి విధోల్లో చేరే వరకు నరేష్ జడ్పి సీఈఓ గా కొనసాగుతారని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పేర్కొన్నారు.

# పార్ట్‌టైం అధ్యాపకులను కాంట్రాక్టు అధ్యాపకులుగా కన్వర్షన్ చేయాలి

*ఎడ్యుకేషన్ కేయూ, మే 18 ప్రభాతవార్త :*
కేయూ పరిధిలో వివిధ విభాగాలలో వారానికి 16పీరియడ్స్‌తో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులను కాంట్రాక్టు అధ్యాపకులుగా కన్వర్షన్ చేయాలని రిజిస్ట్రార్ ఆచార్య మల్లారెడ్డి చాంబర్‌లో గత నాలుగురోజులుగా పార్ట్‌టైం అధ్యాపకులు మెరుపు సమ్మె చేస్తున్నారు. 2014సంవత్సరానికి ముందు పార్ట్‌టైం అధ్యాపకులను సాధారణంగా కాంట్రాక్టు అధ్యాపకులుగా నియమించే పద్ధతి ఉండేదని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ అనుమతి లేకుండా యూనివర్శిటీలలో ఎలాంటి నియామకాలు ఉండకూడదని అనామక సర్క్యులర్ జారీచేశారని, అయినప్పటికీ కేయూలో 2017సంవత్సరంలో ఇంజనీరింగ్ విభాగంలో కాంట్రాక్టు అధ్యాపకులుగా అకాడమిక్ కన్సల్టెంట్‌గా నియామకాలు జరిగాయని, ఒక్కో పార్ట్‌టైం అధ్యాపకులు సుమారు 18ఏళ్ల నుంచి పనిచేస్తున్నారని, కేయూ వీసీ తాటికొండ రమేష్



2021వ సంవత్సరంలో వీసీగా నియమించినప్పుడు నేనుకూడా పార్ట్‌టైం అధ్యాపకుడిగా పనిచేసి వచ్చానని, సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారని, ఇలా మాటలతో మూడు సంవత్సరాల కాలయపాన చేసి మూడురోజుల క్రితం అఫిడవిట్ తీసుకొస్తే కన్వర్షన్ చేస్తానని మాట ఇచ్చి పరిపాలన భవనానికి రాకుండా కాలం వెళ్లదీసే ప్రయత్నం చేస్తున్నారని పార్ట్‌టైం అధ్యాపకులు ఆందోళన చేస్తున్నారు. అలాగే రిజిస్ట్రార్ అసిస్టెంట్ రిజిస్ట్రార్‌లతో మేము పార్ట్‌టైం నుంచి కాంట్రాక్టు అధ్యాపకులుగా అప్‌గ్రేడ్ చేయలేమని అబద్దాలు చెప్పిస్తున్నారన్నారు. వీసీ, రిజిస్ట్రార్ సహాయక రిజిస్ట్రార్ ఒకే దగ్గర కూర్చొని గతంలోజరిగిన ప్రాక్టిసును ఆధారంగా చేసుకొని తమకు ఆర్డర్లు ఇవ్వాలని పార్ట్‌టైం అధ్యాపకులు డిమాండ్ చేస్తున్నారు. సహకరించని అధికారులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో డా.భాగ్యమ్మ, డా.వినోద, డా.దేవోజీనాయక్, డా.నరేందర్ నాయక్, డా.లక్ష్మీనారయణ, డా.సుధీర్, డా.మాధవి, డా.సృజన, వాణి, కళ్యాణిప్రియ, డా.శ్రీనివాస్, మౌనిక, సుజాత, రజని, జోష్ణ, రజిత, హరికుమార్, విజయ, కవిత, కిరణ్, శ్యామ సుందరచారితోపాటు వందమంది పార్ట్‌టైం అధ్యాపకులు పాల్గొన్నారు.

# భారాసా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుకుంటాం

*ఎడ్యుకేషన్ కేయూ, మే 18 ప్రభాతవార్త :*



భారాసా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుకుంటామని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ పాలమకుల కొమురయ్య, కేయూ ఇన్‌చార్జి జెట్టి రాజేందర్ అన్నారు. కేయూ మైదానంలో బీఆర్ఎస్‌వి విద్యార్థి నాయకులతో కలిసి శనివారం వాకర్స్ వద్దనుంచి మొదటి ప్రాధాన్యత ఓటును ఏనుగుల రాకేష్‌రెడ్డి అభ్యర్థించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవున్నా లేకున్నా ప్రజలకోసం పరితపిస్తూ మన కోసం అలుపెరుగని పోరాటం చేయడానికి కంకణబద్ధుడనై ప్రశ్నించే గొంతుకగా పనిచేసి వ్యక్తిగా పట్టభద్రుల ప్రతినిధిగా వారి సమస్యలకోసం పనిచేస్తానని ఆయన అన్నారు. యూనివర్శిటీ విద్యార్థుల సమస్యలపట్ల నిరుద్యోగుల సమస్యల పట్ల కొట్లాడుతానని అన్నారు. ఈసందర్భంగా ఏనుగుల రాకేష్‌రెడ్డి సీరియల్ నెంబర్ 3పై మీ అమూల్యమైన మొదటి ప్రాధ్యాత ఓటువేసి గెలిపించాలని బీఆర్ఎస్‌వి కేయూ విద్యార్థి నాయకులు పట్టభద్రులను కోరారు. కార్యక్రమంలో మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, మాజీ కార్పోరేటర్ జోరిక రమేష్, యువజన రాష్ట్ర నాయకులు డాక్టర్ వీరేందర్, కందికొండ తిరుపతి, రాజేష్‌నాయక్, కేయూ నాయకులు ప్రశాంత్, విజయ్‌కుమార్, రాకేష్, వివేక్, రాజు పాల్గొన్నారు.

# కనిపించడం లేదని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*



మండలంలోని కోతుల నడుమ గ్రామములో సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఫోటోలో ఉన్న మహిళ ఇంటిపేరు తిరుపతి రమ్య, భర్త రాజు, వయస్సు 30 సంవత్సరాలు, కులం ఎరుకల, కోతుల నడుమ గ్రామం నుండి ఈనెల 15న తన ఇద్దరు పిల్లలతో కలిసి తిరుపతి సాత్విక్ వయస్సు 10 సంవత్సరాలు, తిరుపతి తేజేశ్వర్ వయస్సు 8 సంవత్సరాలు పిల్లలతో సహా ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌లో గత మూడు రోజుల నుండి కనిపించడం లేదని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై గోదారి రాజకుమార్ తెలిపారు. కనిపించినచో ఎల్కతుర్తి ఎస్ఐ ఫోన్ నెంబర్ 87126 85130 లేదా పోలీస్ స్టేషన్ నెంబర్ 87126 85013కి ఫోన్ చేసి సమాచారం అందించగలరనీ స్థానిక పోలీస్ అధికారి గోదారి రాజకుమార్ ఈ సందర్భంగా పత్రికలకు వివరించారు.

# ఎంసెట్ ఫలితాలలో లిటిల్‌ఫ్లవర్స్ విద్యార్థుల ప్రభంజనం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::*
శనివారం ప్రకటించిన ఎంసెట్ ఫలితాలలో లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించారని లిటిల్‌ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్‌లు మాగంటి రమేష్‌బాబు, మాగంటి ప్రసాద్‌బాబులు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులైన మోడం మేఘన 3831 ర్యాంకు సాధించిన ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచారని అన్నారు. గత నెలలో ప్రకటించిన ఇంటర్ పరీక్ష ఫలితాలలో మొదటి సంవత్సరం, ద్వితీయ సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచిన లిటిల్ సంస్థలు ఎంసెట్‌లో కూడా ఉత్తమ ప్రతిభను కనపరిచి ర్యాంకులు సాధించడం పట్ల విద్యార్థులు విద్యాసంస్థల ఆవరణలో డైరెక్టర్‌లు మెమోంటో ఇచ్చి సత్కరించారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో విద్యార్థులు ఇంటర్‌లోను ఎంసెట్‌లోను ఉత్తమ ప్రతిబను కనపరిచారని అన్నారు. ఈ విజయానికి కారకులైన విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. అధ్యాపకులు బషీర్‌తో పాటు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి -ఐఎఫ్‌టీయూ

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*
భద్రాచలం గ్రామపంచాయతీ కార్యాలయంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) ఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు గత నెల నిరవధిక సమ్మె కాలపు జీతాలను ఇవ్వాలని, వారి సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్యాలయ కార్యదర్శికు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండా చరణ్ మాట్లాడుతూ .. దాదాపుగా 25 రోజుల పాటు జరిగిన కార్మికుల సమ్మె కొనసాగుతుండగా కరోనా విపరీతంగా ప్రజలను పట్టి పీడిస్తున్న కారణంగా పరిసరాల పరిశుభ్రత అత్యవసరమైనందున అధికారుల సూచన మేరకు కార్మికులు విధుల్లో చేరారని గుర్తు చేశారు. చాలి చాలని జీతాలతో గ్రామపంచాయతీ కార్మికులు పడుతున్న బాధలు, ఇబ్బందులు అధికారులకు తెలియనివికావని, కావున మానవతా దృక్పథంతో ఆలోచించి సమ్మె కాలపు జీతాలను కార్మికులకు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు సత్యం, నాగమణి, దుర్గా శివ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.






# అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

**-ప్రభుత్వం బే షరత్‌గా కొనుగోలు చేయాలని బీజేపీ డిమాండ్**

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*



మండలంలోని ధామెర, చింతపల్లి, సూరారం, గోపాలాపూర్ తదితర గ్రామాలలో శనివారం అకాల వర్షాలకు ధాన్యం తడిసి మొలకెతిన ధాన్యాన్ని సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారని భారతీ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ఆదేశాల మేరకు అధ్యక్షులు కుడుతాడి చిరంజీవి ఆధ్వర్యంలో మండలంలోని దామెర గ్రామంలో వడ్ల, మొక్కజొన్న కళ్ళాలను సందర్శించడం జరిగిందని ఈ సందర్భంగా అన్నారు. వడ్ల కళ్లాలల్లో ఆరబోసిన ధాన్యం అకాల వర్షాలకు తడిసి ముద్దైనాయని అన్నారు. అధికారులు మొక్కజొన్నలను, వడ్లను కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా అన్నారు. బీజేపీ పార్టీ నాయకులు అడేపు శ్రీవర్ధన్, ముస్కె వెంకటేష్, పల్లేపటి మధుకర్, ఆరెపల్లి వినోద్, మంతుర్తి శ్రీకాంత్, చిర్ర శ్రీనివాస్, హంబిరు శ్రీనివాస్, కోడం రమేష్, రాజు, శ్యాం సింగ్, కోలిపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**-రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్**

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*



మండలంలోని దామెర చింతలపల్లి బావుపేట తదితర గ్రామాలలోని రైతుల వద్ద కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు హింగే.భాస్కర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతుల పంట పోలల నుండి తెచ్చి ఆరబోసిన గింజలను అకాల వర్షాలకు తడిసి ముద్దయిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ అన్నారు. తడిసిన ధాన్యాన్ని అధికారులు ఎటువంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి ఏవో ఎంపీడీవో కార్యాలయంను ముట్టడిస్తామని హెచ్చరించారు. మండల అధ్యక్షుడు కొక్కు తిరుపతి, కార్యదర్శి కోదాటి మాధవరావు, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వామి ఉత్సవం


*ఆత్మకూరు,మే18,ప్రభాతవార్త*



శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఉత్సవాలను ఆత్మకూరు మండలం నీరుకుళ్ల గ్రామంలో శనివారం విశ్వకర్మ సంఘం అధ్వర్యంలతో ఘనంగా నిర్వహించారు సందర్బంగా వేద పండితుల చేత ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు, వినోద్, శ్రీనివాస్, రాజేశ్వరచారి, గురుసాయి, భక్తులు పాల్గొన్నారు.

## జిల్లాల కలెక్టర్లు సీపీలు, ఎస్పీలు డీసీపీలతో ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

*వరంగల్ కలెక్టరేట్, మే 18, (ప్రభాతవార్త) :*
జూన్ 9న జరగనున్న గ్రూప్ -1 ప్రిలిమినరీ ఎగ్జామ్‌కు అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి






ఆదేశించారు. గ్రూప్-1 ప్రిలిమినరీ ఎగ్జామ్‌కు సంబంధించిన ఏర్పాట్లపై శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లు సీపీలు, ఎస్పీలు డీసీపీలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వరంగల్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అదనపు కలెక్టర్ సంధ్యారాణి, పరీక్షల సమన్వయకర్త చంద్రమౌళి తదితరులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ...పరీక్ష ప్రశాంతంగా పారదర్శకంగా జరిగేలా కలెక్టర్లు ఎస్పీలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలు జరగకుండా చూసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని వసతులు కల్పించాలని, తగిన నిఘా వ్యవస్థను కూడా ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు అమర్చాలని, సెల్ఫోన్లతోపాటు ఎలక్ట్రానిక్ సంబంధించిన వస్తువులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించవద్దని ఆదేశించారు. కలెక్టర్లు పోలీస్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఆయా పరీక్ష కేంద్రంలో తగిన బందోబస్తు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓఎంఆర్ షీట్లు, ప్రశ్నపత్రాలను ఆయా పోలీస్ హెచ్ క్వార్టర్లలో తగిన బందోబస్తు మధ్య ఉంచాలని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలకు వాటిని జాగ్రత్తగా తీసుకెళ్లాలని, పరీక్ష కంటే ముందు ఇన్ టైంలో చేరేలా చూడాలని సూచించారు.

జూన్ 9న 10.30 నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు పరీక్ష జరుగుతుందని, ఉదయం 9.00 గంటల నుంచి అభ్యర్థులను కేంద్రాల్లోకి అనుమతించాలని, అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. అభ్యర్థులు ఇన్విజిలేటర్లు సెల్ ఫోన్లు తీసుకెళ్లకుండా ప్రత్యేక దృష్టి సారించాలని, పరీక్ష కేంద్రాల్లో కిటికీల వద్ద తగిన భద్రత సిబ్బందిని ఉంచాలని, ప్రహరీ గోడల వెంట చుట్టూ తగిన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని, పరీక్షలకు సంబంధించి ఎలాంటి మాస్ కాపీయింగ్, పేపర్ లీకేజీ జరగకుండా పకడ్బందీగా వ్యవహరించాలని తెలిపారు. రీజినల్ కోఆర్డినేటర్స్ చీఫ్ సూపరింటెండెంట్లు పరీక్ష ముగిసే సమయం వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా చూసుకోవాలని, మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని పేర్కొన్నారు.

# టిఎస్ స్థానంలో టిజి తక్షణమే అమలు

### అన్ని శాఖల అధికారులు తక్షణమే అమలు చేయాలని ఆదేశాలు జారీ - జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

*వరంగల్ కలెక్టరేట్, మే 18, (ప్రభాతవార్త) :*
టిఎస్ స్థానంలో టిజీగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తర్వులు జారీ చేసినందున జిల్లాలోని అన్ని శాఖల అధికారుల తక్షణమే అమలు చేయాలని జిల్లా కలెక్టరన పి. ప్రావీణ్య ఆదేశించారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర అబ్రివియేషన్స్ సూచించే టీఎస్ స్థానంలో టీజీని వినియోగించేందుకు కేంద్రం అనుమతిస్తూ గెజిట్ జారీ చేసిన దృష్ట్యా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి శుక్రవారం ఉత్తర్వులు వెలువడ్డాయని అన్నారు. జిల్లాలో ఇకపై అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, ఏజెన్సీలు, పబ్లిక్ సెక్టార్ యూనిట్లు, ఏజెన్సీలు, స్వయంప్రతిపత్తి గల సంస్థలు, వెబ్‌సైట్‌లు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు..ఏదైనా ఇతర అధికారిక కమ్యూనికేషన్లు సైతం తెలంగాణ కోడ్‌ను టీఎస్ బదులుగా టీజీని వాడాలని కలెక్టర్ కోరారు. లెటర్ హెడ్లు, రిపోర్టులు, నోటిఫికేషన్లు, అధికారిక వెబ్ సైట్లు, ఆన్లైన్ ప్లాట్ ఫార్మ్స్, పాలసీ పేపర్లు, జీవోలు, ఇతర అధికారిక కమ్యూనికేషన్లన్నింటిపై టీఎస్ స్థానంలో టీజీగా మార్చాలని పేర్కొన్నారు. శాఖల ద్వారా భవిష్యత్తులో నిర్వహించే ఉత్తర, ప్రత్యుత్తరాలలో టీఎస్‌కు బదులుగా టీజీని ముద్రించాలని సూచించారు. ఈ మేరకు తీసుకున్న చర్యలపై ఈ నెల 25వ తేదీలోపు అన్ని శాఖల అధికారులు నివేదికలు పంపాలని, అట్టి నివేదికలు క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదికలు పంపనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో భద్రకాళీ బద్రీశ్వరుల కళ్యాణ మహోత్సవం

### వరంగల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ లయన్ ఆడెపు రవీందర్

*పోచమ్మ మైదాన్, మే 18, (ప్రభాతవార్త)*
శ్రీశ్రీశ్రీ బద్రకాళీ బద్రీశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఓరుగల్లులో అత్యంత ప్రాచీన ప్రసిద్ధి గాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీ భద్రకాళీ అమ్మవారి ఆలయంలో 15 సంవత్సరాలుగా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ లయన్ ఆడెపు రవీందర్ తెలిపారు. ఈ సంవత్సరం కూడా శ్రీ భద్రకాళీ మాత బద్రీశ్వరుల కళ్యాణ మహోత్సవం ఈనెల 20న సోమవారం ఉదయం 10 గంటలకు ఉమ్మడి వరంగల్ జిల్లా పద్మశాలి బంధుమిత్రులతో కలిసి భక్తులందరి సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించబడుతున్న సందర్భంగా వరంగల్ ఉమ్మడి జిల్లా పద్మశాలి కుల బంధువులు కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవారి కృపా కటాక్షాలకు పాత్రులు కావాలని రవీందర్ కోరారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.



## ఘనంగా పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల, గోవింద మాంబగారి కళ్యాణ మహోత్సవము

*భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):*
భువనగిరి మండలం చందుపట్ల గ్రామంలో ఉన్నటువంటి శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో శనివారం భూత, భవిష్యత్, వర్తమాన కాలజ్ఞానము రాసి నిర్వికల్ప జీవ సమాధిలో ఉన్న కలియుగ ప్రత్యక్ష దైవము శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిందమాంబ గారి కళ్యాణం, ఆరాధన పూజ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తంగేళ్లపల్లి గిరిధరాచారి, చిలుబోజు విజయ్ కుమార్ చారి, మూటకోడూరు రాజు చారి, మహంకాళి సురేష్ చారి, తంగళ్ళపల్లి బ్రహ్మచారి, తంగళ్ళపల్లి నందు చారి, గాళ్ళ బండి నరసింహా చారి, తంగళ్ళపల్లి వెంకటాచారి, చిలుబోజు చారి, వెల్దుర్తి వంశీ చారి, రాళ్ల బండి సాయి చారి తదితరులు పాల్గొన్నారు.



# గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

*పోచమ్మ మైదాన్, మే 18, (ప్రభాతవార్త)*
గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం వరంగల్ రైల్వే స్టేషన్ వెనకాల శరణ్య హోటల్ ముందు గల్లీలో లభ్యమైనట్లు వరంగల్ కమిషనరేట్ ఇంతేజార్‌గంజ్ పోలీసులు తెలిపారు. ముస్లిం వ్యక్తిగా గుర్తించినట్లు తెలిపారు. ఆ మృతదేహాన్ని వరంగల్ ఎంజిఎం ఆస్పత్రి మార్చురీలో భద్రపరిచినట్లు తెలిపారు. ఆ వ్యక్తి ఆచూకీ తెలిసిన వారు ఇంతేజార్‌గంజ్ సిఐ 8712685118, పోలీసు స్టేషన్ 8712685007 నెంబర్లలో తెలపాలని సూచించారు.



## వైభవోపేతంగా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవం



*నడికూడ,(ప్రభాతవార్త):*
నడికూడ మండల కేంద్రంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవం నడికూడ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో



వైభవోపేతంగా జరిగింది. పురోహితులు కడివెండి ప్రశాంత్ చారి, బండ్లోజు రమేష్ చారిలచే శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి-గోవిందాబల కళ్యాణ మహోత్సవంలో స్వామి వారు అభిజిత్ లగ్నమున అమ్మవారి మెడలో మంగళసూత్రం కట్టడం జరిగింది. ఉదయం నుంచి గణపతి పూజ, పూజ మండప ఆరాధన, రుద్ర హోమం, లక్ష్మి గణపతి హోమం, నవగ్రహ హోమం, పూర్ణాహుతి మహా నివేదన అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. అనంతరం స్వామి వారి రథాన్ని సాయంత్రం గ్రామంలోని వీదుల్లో ఊరేగింపు నిర్వహించి, భక్తుల హరతులు అందుకొని తిరగి స్వామి వారి ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కడివెండి నరేందర్‌చారి, గ్రామ కమిటి అధ్యక్షుడు ఎలకంటి రాజు చారి, ఉపాధ్యాక్షుడు బెజ్జంకి రాజేందర్‌చారి, ప్రధానకార్యదర్శి బండ్ల రాజు చారి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# చందుర్తి పోలీస్ స్టేషన్‌లో పురుగుల మందు డబ్బాతో యువకుడు ఆత్మహత్యాయత్నం





చందుర్తి, ప్రభాతవార్త.

పోలీసులు వేధిస్తున్నారంటూ చందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఎన్గల్ గ్రామానికి చెందిన మ్యాకల జలంధర్ అనే యువకుడు పురుగుల మందు డబ్బాతో శనివారం సాయంత్రం ఆత్మహత్యకు యత్నించాడు. బాధితుని కథనం ప్రకారం ఎన్గల్ గ్రామంలో ఇళ్ల స్థలాల సరిహద్దు వివాదం గత ఎనిమిది మాసాలుగా కొనసాగుతుంది. అప్పుడే పోలీసులను ఆశ్రయించగా గ్రామ పెద్దల సమక్షంలో పంచాయతీ చేసుకోవాలని సూచించారు. పంచాయతీ పెద్దల తీర్మాణాన్ని వ్యతిరేకిస్తూ మల్లేశం తిరిగి నవంబర్‌మాసంలో పోలీసులను ఆశ్రయించాడు. ఇరువురి మధ్య సయోధ్య కుదిర్చేందుకు యత్నించినప్పటికీ వినిపించుకోలేదు. పంచాయతీ పెద్దల తీర్మాణానికి కట్టుబడి ఉంటానని జలంధర్ పోలీసుల ఎదుట వాపోయిన, పెద్ద మనుషులు అందరిపై కేసు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరించారు. జనవరి మాసంలో జిల్లా ఎస్పీకి ఠాణా దివాస్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో కొన్ని రోజుల వివాదం సద్దు మణిగింది. తిరిగి నెల రోజుల నుంచి పలు మార్లు జలంధర్‌ను పోలీసు స్టేషన్లకు పిలిపిస్తూ కేసు నమోదు చేస్తామంటూ పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న కానిస్టేబుల్‌తోపాటు సిబ్బంది వేధిస్తున్నారంటూ ఏప్రిల్ 8వ తేదీన జిల్లా ఎస్పీని కలిసి తమ గోడును మళ్లీ వెళ్లిబుచ్చుకున్నారు. విచారణ చేపట్టాలని చందుర్తి సి వెంకటేశ్వర్లుకు ఆదేశాలు జారీ చేయడంతో ఎన్గల్ గ్రామానికి వెళ్లి విచారణ చేపట్టారు. ఎవరి హద్దుల్లో వారే ఉండాలని ఆదేశించారు. కానీ మళ్లీ మధ్యలో ఎస్ఐ జలంధర్‌ను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి సాయంత్రం వరకు ఉంచుకొని వదిలేశారని, తమకు న్యాయం జరగడం లేదని ఏప్రిల్ 25న తిరిగి ఎస్పీకి ఫిర్యాదు చేశారని తెలిపారు. దీంతో స్థల విషయంలో మళ్లీ మళ్లీ ఎస్ఐ పిలిపిస్తూ వేధిస్తున్నాడని ఆరోపించారు. ఎదుటి ఫిర్యాదు దారుడు పిలిపించి ఇబ్బందులు పెడుతున్నాడని, తాము ఎన్నిసారుల ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని వాపోయారు. శనివారం ఉదయం 8గంటల ప్రాంతంలో తమను పోలీస్ స్టేషన్‌కు పిలిపించుకోగా, మల్లేశం పనులు చేయించేందుకు ఇసుక పోయించి పనులు చేసేందుకు సిద్ధమయ్యాడని, తాము ఇంటికి వెళ్లగానే ఇసుక కనిపించడంతో తల్లి ఎల్లవ్వతో చెల్లి పావనితో కలిసి జలంధర్ పురుగుల మందు డబ్బాను వెంట తీసుకొని పోలీస్ స్టేషన్‌లో ప్రత్యక్షమయ్యాడు. కవర్లో పురుగుల మందు డబ్బాతో పోలీస్ స్టేషన్‌కు వెళ్లే ప్రయత్నం చేయగా, అనుమానం వచ్చి అక్కడే ఉన్న హెడ్ కానిస్టేబుల్ రంగ స్వామి అడ్డుకునే ప్రయత్నంలోనే కవర్ డబ్బాను తీసి తాగేందుకు ప్రయత్నించే క్రమంలో పోలీసులు అడ్డుకొనే క్రమంలో జలంధర్ చేతిలో ఉన్న పురుగుల మందు డబ్బా కింద పడటంతో ప్రమాదం తప్పింది. ఆరు మాసాల పోలీసులు వేధిస్తున్నారని ఆరోపిస్తూ తాము చచ్చేందుకు సిద్ధమైనమంటూ జలంధ్ తల్లి ఎల్లవ్వ, చెల్లి పావని బోరున విలపించారు. సిఐ వెంకటేశ్వర్లు ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ చేపడుతామని హామీ ఇచ్చారు. ఈ విషయమైన ఎస్ఐ శ్రీకాంత్‌ను వివరణ కోరగా, తాము ఎవరిని వేధించడం లేదని, చట్ట ప్రకారమే ముందుకు సాగడం జరుగుతుందని అన్నారు.

# భూవివాదంలో నలుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు ?

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని పట్టణంలో ఓ భూవివాదంలో సూత్రదారులైన నలుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో గత కొంత కాలంగా భూ వివాదాలు ఎన్ని జరుగుతున్న సరైన విచారణ జరగక చాలా మంది అన్యాయానికి గురవుతున్నారని ఆరోపణలు వస్తున్న దరిమిలా పోలీసు అధికారులు ఈ భూవివాదాలు సృష్టించి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది. ఇటీవలి కాలంలో కొన్ని వివాదస్పదమైన భూములను కొనడం, అందులో సెటిల్‌మెంట్లు చేయడంలో ఆరి తేరిన వివాదాస్పదమైన వ్యక్తులను పోలీసులు విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. ఈ నలుగురు వ్యక్తులకు పట్టణంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకుల మద్ధతు ఉన్నట్లుగా చెప్పుకుంటున్నారు. మొత్తం మీద ఈ నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం గోదావరిఖని పట్టణంలో సంచలనంగా తయారైంది. ఇది ఇలా ఉండగా, నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నది ఉన్నత పోలీసు అధికారికి చెందిన ప్రత్యేక బృందంగా తెలుస్తుంది.

# రుద్రంగిలో చిరుతపులి కలకలం

రుద్రంగి, మే 18, ప్రభాతవార్త :

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రంలోని నల్ల గుట్ట ప్రాతంలో చిరుతపులి సంచరిస్తున్నట్లు స్థానికులు ఆనవాళ్ళు కనుగొన్నారు. మండలకేంద్రానికి చెందిన చిట్టాపురం గంగధర్ అనే రైతు నల్లగుట్ట





ప్రాతంలో తన వ్యవసాయ పొలం వద్ద గుడిసేలో కట్టేసి ఉన్న గేదె దూడపై శుక్రవారం రాత్రి సమయంలో చిరుతపులి దాడి చేసి చంపినట్లు రైతు తెలిపాడు. గుడిసె చుట్టూ చిరుత నడిసిన కాలి వెలిముద్రలు కనిపించగా, సంవత్సరం పాటు కాపాడుకున్న లేగా దూడను చిరుత చంపడంతో రైతు ఆవేదనకు గురయ్యాడు. నల్లగుట్ట ప్రాంతంలో చిరుతపులి సంచరిస్తుండం రుద్రంగిలో కలకలం రేపగా, ఈ ప్రాంత రైతులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

# తడిసిన వరి దాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి

**బిజెపి మండల అద్యక్షులు రేకులపల్లి రవీందర్ రెడ్డి**

కొడిమ్యాల,ప్రభాతవార్త :

రైతు సమస్యలపై బిజెపి రణభేరి కార్యక్రమంలో భాగంగా బిజెపి జాతీయ ప్రదాన కార్యదర్శి బండి సంజయ్ సూచన మేరకు శనివారం కొడిమ్యాల మండల కేంద్రంలోని వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక బిజెపి నాయ కులతో కలిసి సందర్శించారు. ఈ సందర్బంగా బిజెపి మండల అద్య క్షులు రవీంధర్ రెడ్డి మాట్లాడుతూ గత వారం నుండి వడగాలుతో కురుస్తున్న అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లో తడిసిపోయిన వరి దాన్యాన్ని వెంటనే కొనగోలు చేసి కొనుగోలు వేగవంతం చేయాలని లేని పక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున నిరసన తెలియజేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి నాంపల్లి మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, బిజెపి మండల నాయకులు మచ్చ



రాజు, అంకం మహేంధర్, బండారి నరేష్, మంచాల భూమేష్, భోగ రాకేష్, రాజు, రైతులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఆందోళనను అడ్డుకున్న పోలీసులు

చందుర్తి, ప్రభాతవార్త.

వరి ధాన్యం కొనుగోలులో జాప్యాన్ని నిరసిస్తూ చందుర్తి మండలంలోని రామన్నపేట గ్రామానికి చెందిన రైతులు చందుర్తి మండల కేంద్రంలో ఆందోళన చేయడానికి శనివారం వస్తుండగా, పోలీసులు రామన్నపేట గ్రామ



శివారులో అడ్డుకున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న చందుర్తి ఎస్ఐ సిహెచ్. శ్రీకాంత్ మార్గం మధ్యలో రైతులను అడ్డుకొని వారిని సముదాయించి వెనక్కి పంపారు. దీంతో రైతులకు పోలీసులకు మధ్య కొద్ది సేపు చిన్నపాటి వాగ్వాదం చోటు చేసుకుంది. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ రైతులు తమ ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమస్యను పరిష్కరించుకోవాలని అన్నారు. తాము కూడా అధికారులతో మాట్లాడి ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

# నాగంపేటలో శ్రీ లక్ష్మినర్సింహస్వామి బ్రహ్మోత్సవాలు

**కల్యాణ మహోత్సవానికి ముస్తాబయిన ఆలయం**

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామంలోని శ్రీ లక్ష్మినర్సింహస్వామి బ్రహ్మోత్సవాలకు ఆలయం ముస్తాబయింది. 20వ వార్షికోత్సవంలో భాగంగా ఆదివారం నుండి మొదలుకొని మూడు రోజుల పాటు జరిగే స్వామివారి బ్రహ్మోత్సవాలకు ఆలయాన్ని రంగు రంగుల విధ్యుత్ ధీపాలతో అలంకరించారు. మొదటి రోజు స్వామివారి అభిషేకం, రెండవ రోజు దేవతా పూజ, అంకురార్పణ, ధ్వజ ప్రతిష్ట, హోమం, మూడవ రోజు మంగళవారం శ్రీ లక్ష్మినర్సింహ స్వామివారి కల్యాణమహోత్సవం నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని గ్రామంలో జాతర సందడి నెలకొనివుంది. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఏలాంటి అసౌకర్యం కల్గకుండా ఆలయ కమిటి, గ్రామస్థులు దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

# అబుదాబి ఆలయంలో ఆది శ్రీనివాస్ పూజలు

చందుర్తి, ప్రభాతవార్త.



ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అబుదాబి హిందూ ఆలయంలో శనివారం పూజలు చేశారు. అన్ని హంగులతో నిర్మించిన ఆలయంలో పలు దేవతలను ప్రతిష్టించారు. ఈ ఆలయాన్ని ఆది శ్రీనివాస్ సదంర్శించి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐలు మోతే బాబు, కటకం రవి, తిరుపతి తదితరులు ఆది శ్రీనివాస్‌కు ఆలయ ప్రాముఖ్యతను వివరించారు.

# ఘనంగా వాసవి మాత జయంతి

గొల్లపల్లి,ప్రభాతవార్త :



వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవి మాత జయంతి వేడుకలు మండల కేంద్రం లోని వైశ్యభవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా వాసవి మాత ఆలయంలోని గౌరి పూజ, కుంకుమ పూజ నిర్వహించారు. అనంతరం సంఘ సభ్యులకు తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బొల్లం రమేష్, వైశ్య సంఘం, పట్టణ అధ్యక్షులు అనంతుల భూమయ్య, ప్రదాన కార్యదర్శి వెలిచాల బుచ్చయ్య, కోశాధికారి పల్లెర్ల గంగాధర్, దొంతుల రాజేశం, పల్లెర్ల వీరేశం, పట్టణ ప్రధాన కార్యదర్శి వెలిచాల బుచ్చయ్య, ఉపాధ్యాక్షులు పాత సంతోష్, కోశాధికారి పల్లెర్ల గంగాధర్, దొంతుల రాజేశం, పల్లెర్ల వీరేశం, ఎర్ర మల్లేశం, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# జూన్ 9న గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష

**-ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 01:00 వరకు పరీక్షా సమయం**
**-బయోమెట్రిక్ విధానంలో అభ్యర్థుల హాజరు నమోదు**
**-గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలు నిర్వహించేందుకు సన్నద్ధం కావాలి...**
**-టిజిపీఎస్సి చైర్మన్ మహేందర్ రెడ్డి**



*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

జూన్ 09న నిర్వహించే తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని జిల్లాల కలెక్టర్లు సన్నద్ధం కావాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, రీజినల్ కోఆర్డినేటర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఐడిఓసి నుండి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిజిపిఎస్సి చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జూన్ 9 తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించు గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. ఎటువంటి పొరపాట్లు జరుగకుండా, సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. జూన్ 09న ఉదయం 10-30 నుండి మధ్యాహ్నం 1-00 వరకు నిర్వహించనున్న గ్రూప్1 పరీక్షను ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్టమైన ఏర్పాట్లను చేపట్టాలని, చీఫ్ సూపరింటెండెంట్ మానిటరింగ్ చేసే విధంగా సి.సి. కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 17 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, మొత్తం 4473 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా ప్రతి రూమ్ లో విద్యుత్ సౌకర్యం, త్రాగునీరు ఏర్పాటు చేయాలని పరీక్షకు రెండు రోజుల ముందే పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి కేంద్రాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. మ్యాపులు, పటికలు, గడియారాలు, ఇతరత్రా లేకుండా చూడాలన్నారు. ప్రతి గదిలో సరైన లైటింగ్, ఫ్యాన్లు సక్రమంగా జరిగే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి గదిలో సీసీ కెమెరా ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాలన్నారు. దివ్యాంగులైన అభ్యర్థుల కోసం గ్రౌండ్ ఫ్లోర్ ను కేటాయించాలని పరీక్ష కేంద్రం ఆవరణలో సుమారు మూడు కిలోమీటర్ల పరిధిలో ఎలాంటి జిరాక్స్ సెంటర్లు తెరుచుకోకుండా చూడాలని, 144 సెక్షన్ విధించి 100 మీటర్ల దూరం వరకు ఇతరులను రానివ్వకూడదని పేర్కొన్నారు. అత్యవసర చికిత్సా కేంద్రాలు ఏర్పాటు చేసి, ప్రతి పరీక్ష కేంద్రం వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. కచ్చితంగా మహిళా కానిస్టేబుల్ ను విధులలో ఉంచాలని ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా పరిశీలించి సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచీలు పరీక్ష కేంద్రంలోకి అనుమతించవద్దని పేర్కొన్నారు. అభ్యర్థులు మాస్ కాపీయింగ్ కు పాల్పడకుండా పోలీస్ శాఖ నుంచి ఎస్హెచ్ఓ స్థాయి అధికారి పరీక్ష పూర్తయ్యే వరకు నిరంతర పర్యవేక్షించాలని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్ట్రాంగ్ రూమును ఏర్పాటు చేసి క్లోజ్ వాహనంలో పోలీస్ ఎస్కార్ట్ ద్వారా ప్రశ్నాపత్రాలను పరీక్ష కేంద్రాలకు తరలించాలని పరీక్ష పూర్తయిన తర్వాత పోలీస్ ఎస్కార్ట్ ద్వారా తిరిగి స్ట్రాంగ్ రూమ్ కు ప్రశ్నపత్రాలను తరలించాలన్నారు. రీజినల్ కోఆర్డినేటర్ రూట్ అధికారులను నియమించి పరీక్ష జరిగే రోజు రూట్ అధికారులకు వారి వారి రూట్లలో పంపించాలని తెలిపారు. బయోమెట్రిక్ విధానం ద్వారా హాజరు నమోదు చేసుకోవడం జరుగుతుందని ప్రతి అభ్యర్థి బయోమెట్రిక్ అనుసరించాలని అన్నారు. రీజినల్ కోఆర్డినేటర్లు బయోమెట్రిక్ హాజరు నమోదు చేయడానికి సిబ్బంది నియమించి వారికి తగిన శిక్షణ ఇవ్వాలని కోరారు. అభ్యర్థులను పరీక్ష కేంద్రాల లోపలికి ఉదయం 09:30 నుండి అనుమతించాలని అభ్యర్థులు చెప్పులు మాత్రమే వేసుకొని రావాలని అన్నారు. ఓఎంఆర్ షీట్ నింపడంలో అభ్యర్థులు హాల్ టికెట్ లో పేర్కొనబడిన సూచనలు క్షుణ్ణంగా పరిశీలించుకొని పరీక్షా కేంద్రానికి హాజరు కావాలని తెలిపారు. పరీక్షకు ముందు బబ్లింగ్ గురించి అభ్యర్థులకు తెలియజేసి, టి.జి.పి.ఎస్.సి. నియమ, నిబంధనల ప్రకారం పరీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు. అన్ని శాఖలు సమన్వయంగా పనిచేసే గ్రూప్ 01 ప్రిలిమినరీ పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని టిజిపిఎస్పి చైర్మన్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, రీజినల్ కోఆర్డినేటర్ శ్యామ్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# అందరికి ఆదర్శం, స్వచ్ఛభారత్ లక్ష్యం

**-పచ్చని చెట్లు అందరి ప్రగతికి బంగారు బాటలు**
**-తాడ్వాయి పోలీసు స్టేషన్‌లో స్వచ్ఛభారత్ పనులు**
**-ఏది జరిగినా చేపట్టినా ఇక్కడ సంచలనాత్మకమే ..**



*మేడారం, ప్రభాతవార్త :*

అందరికి ఆదర్శంగా ఉండేందుకు స్వచ్ఛభారత్‌ను చేపట్టడం అభినందనీయంగా ఉంది. ఇండ్ల చుట్టూ పరిశుభ్రంగా ఉంచితే రోగాలు దరి చేరకుండా ఉంటాయి. పచ్చని మొక్కలు పెంచుతూ ఆహ్లాదకరంగా ఉంటుంది. ఆ ఇంట్లోని వాళ్ళంతా ఆరోగ్యంగా ఉంటారు. మొక్కలను పెంచినా ఆ ఇంటి పరిసరాల పక్కన గల వాళ్ళంతా ఆరోగ్యంగా ఎదుగు తారు. తాడ్వాయి పోలీసు స్టేషన్‌లో ఎస్సై శ్రీకాంత్‌రెడ్డితో పాటు ఎస్సై చింత నారాయణ, మిగతా సిబ్బంది అందరూ కలిసి రెండు రోజుల నుంచి స్వచ్ఛభారత్ పనులు చేపడుతున్నారు. స్టేషన్ భవనం ఆవరణంలో గల పిచ్చిమొక్కలను తొలగించే పనులు చేస్తున్నారు. ఎండి పనికి రానివి మొక్కలను చెత్తా చెదారాన్ని ఏరి వేసి వాహనంలో తీసుకుని వెళ్లి ఊరికి దూరంగా తలబెడుతున్నారు. దాంతో పాటు ఊరి చివరలో స్మశాన వాటికలో పడివేస్తున్నారు. స్టేషన్ ఆవరణలో గల వాటర్ ట్యాంకు చుట్టూ పెరిగిన పనికి రాని మొక్కలను చెత్తా చెదారాన్ని ఏరి వేస్తున్నారు. సేవా కార్యక్రమాలు చేయడం, స్టేషన్ చుట్టూ ఆహ్లాదకరంగా ఉంటుంది. అనే క్రమంలో చెత్తా చెదారం, ఏరివేత వంటి పనులు చేయడం మూలంగా ఎక్సైజ్ చేసినట్లు అవుతుంది. తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి, సిబ్బంది హోంగార్డులు ఆవరణలో గల భవనాల చుట్టూ పిచ్చి మొక్కలను తొలగించారు. దీంతో పాటు భవనం చుట్టూగా అపరిశుభ్రత లేకుండా తొలగి పోయింది. క్రిమికీటకాలు దూరంగా పోతాయి. స్వచ్ఛ భారత్ అనేది అన్నింటికి మంచిదని పోలీసులు ఈ సేవా కార్యక్రమాలను చేపట్టారు. మిగతా ప్రజలు కూడా తాడ్వాయి పోలీసులను ఆదర్శంగా తీసుకుని స్వచ్ఛ భారత్ చేపట్టినట్లు అయితే బాగుంటుంది. ఈ గ్రామాలలోని ఇండ్ల చుట్టూ పరిశుభ్ర చేపట్టాల్సి ఉంటుంది. ఏది జరిగినా .. ఏది చేసినా ఇక్కడ సంచ లనా త్మకంగానే జరుగుతుంది. ములుగు జిల్లాలో 9 మండలాలు ఉన్నాయి. తాడ్వాయి పోలీసులు చేపట్టిన స్వచ్ఛభారత్ పనులు మిగతా వాళ్ళు కూడా చేపట్టి జిల్లాలోనే ఆదర్శంగా నిలవాలని కోరుకుందాం. కోపం వంటి లక్షణాలు అంతరించి పోతాయి. మనుషులంతా ప్రశాంత జీవనంలోకి ఉంటారు. ఈ కార్య క్రమంలో ఏఎస్సై చింత నారాయణ, ఆర్మీ రమేష్, పూజారి రమేష్, మోరె సాంబయ్య, రవీందర్, వెంకన్న, హోంగార్డులు పాల్గొన్నారు

## జాకారంలో న్యాయ విజ్ఞాన సదస్సు

**ముఖ్య అతిథిగా మేకల మహేందర్**

*ములుగు, మే 18, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో జాకారం గ్రామ పంచాయతీ ఆవరణలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ ఉచిత న్యాయం, కుటుంబ తగాదాలు, రైతుల సాగు చట్టాలు, ఫోక్సో చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోతు స్వామిదాసు, అసిస్టెంట్ లిగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్, డిఎల్ఎస్ఏ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి

**-మాజీమంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్**

*మహబూబాబాద్,మే18,ప్రభాతవార్త*



త్వరలో జరుగబోయే నల్గొండ,వరంగల్,ఖమ్మం జిల్లాల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ పిలుపునిచ్చారు. శనివారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక బాలాజీ గార్డెన్‌లో మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లా డుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగు తుందన్నారు. ముఖ్యంగా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో బిఆర్ఎస్ ముందుందన్నారు. నిరుద్యోగ యువతీయువకులు బిఆర్ఎస్ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమా వేశంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయ కులు ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్, బీరవల్లి భరత్‌కుమార్‌రెడ్డి, యాకు బ్‌రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## టి.ఎస్ నుండి టి.జి మార్పు ఉత్తర్వులను పాటించాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు టి.ఎస్ బదులుగా టి.జిగా మార్చాలని ప్రభుత్వ శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదేశించారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర అబ్రివేషన్‌గా సూచించే టిఎస్ స్థానంలో టిజిని వినియోగించేందుకు కేంద్రం అనుమతిస్తూ గెజిట్ జారీ చేసినట్లు తెలిపారు. జిల్లాలోని పబ్లిక్ సెక్టార్ యూనిట్లు, ఏజెన్సీలు, స్వయం ప్రతిపత్తి గల సంస్థలు, ప్రభుత్వ సంస్థలన్ని ఇకపై వాటి పేర్లను టిజితో ప్రారంభమయ్యేలా మార్చుకోవాలని సూచించారు. లెటర్‌హెడ్‌లు, రిపోర్టులు, నోటిఫికేషన్లు, అధికారిక వెబ్‌సైట్లు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంలు, పాలసీ పేపర్లు, ఇతర అధికారిక కమ్యూనికేషన్‌ల అన్నింటిపై టిఎస్ స్థానంలో టిజిగా మార్చాలని తెలిపారు.

## అకాల వర్షాలకు నీటిలో తేలుతున్న పంట పొలాలు

**-మోరంచ వాగు వరదకు 100 ఎకరాలలో మునిగిన పొలాలు**
**-కనీసం పంటలను పరిశీలించని వ్యవసాయ శాఖ అధికారులు**
**-ఆందోళనలో రైతులు**

*గణపురం, మే 18, ప్రభాతవార్త*

మండలంలో మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రైతులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎన్నడూ లేని విధంగా మే నెలలో ఆకస్మికంగా భారీ వర్షాలు కురుస్తుండడంతో మోరంచవాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. మోరంచవాగు పరిసర ప్రాంతాలలోని పంట పొలాలు మోకాళ్ళ లోతు వరద నీటిలో తేలుతున్నాయి. కోత దశకు చేరుకున్న వరి పూర్తిగా నీటిలో మునిగిపోవడంతో పొలంలోనే వరి ధాన్యం మొలకలు రావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మోరంచవాగు పరివాహక ప్రాంతాలలో సుమారు 300 ఎకరాలకు పైగా పంటలు నీటిలో మునిగిపోయాయని మండలంలోని పలు గ్రామాల రైతులు తెలుపుతున్నారు. ఇప్పటివరకు ఎలాంటి వ్యవసాయ శాఖ అధికారులు పొలాలను సందర్శించడం కానీ, నష్టపరిహారం అందించేందుకు పంటలను పరిశీలించడం గాని జరుగడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఐకెపి సెంటర్లలో పోసిన వరి ధాన్యం పూర్తిగా తడవడంతో ఆరబెట్టినప్పటికి మళ్లీ వర్షాలు పడు తుండ డంతో సెంటర్లలోనే వరి ధాన్యం మొలకెత్తిందని రైతులు తెలుపు తున్నారు. మునిగిన పంట పొలాలపై జిల్లా, మండల వ్యవసాయ శాఖ అధికారులు పంటలను పరిశీలించి వారికి నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.



# విమానక సేవపై భద్రకాళి అమ్మవారిని ఊరేగింపు

### - ఉభయ దాతలుగా తెలంగాణ, వరంగల్ ఉమ్మడి జిల్లా గౌడ సంఘం

*వరంగల్ కలెక్టరేట్, మే 18, ప్రభాతవార్త :*

వరంగల్ నగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచి శ్రీ భద్రకాళీ దేవస్థానంలో భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలు శనివారం వారానికి 9వ రోజుకు చేరుకున్నాయి. అమ్మవారికి ఉదయం 4 గంటలకు నిత్యాహ్నికం పూర్తి చేసి చత్తస్థానార్చన జరిపిన తర్వాత అమ్మవారికి వసంతోత్సవం నిర్వహించారు. ఉదయం చతురంతసేవ సాయంకాలం విమానక సేవ పై అమ్మవారిని ఊరేగించారు. అమ్మవారికి బలి ఉత్సవం జరిపిన పిమ్మట చతురంతసేవ వైభవంగా నిర్వహించారు. సాయంకాలం సర్వభూపాల వాహన సేవ కూడా అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈబ్రహ్మోత్సవాలలో 9వ రోజు తెలంగాణ, వరంగల్ ఉమ్మడి జిల్లా గౌడ సంఘం వారు ఉభయ దాతలుగా వ్యవహరించారు. అనంతరం తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో అనేకమంది గౌడ కుల పెద్దలు అమ్మవారికి పట్టు వస్త్రాలు, పూలు, పండ్లు, పూజా ద్రవ్యరాములు శిరస్సు మీద ధరించి మేళతాళాలతో వేద స్వస్తితో గుడిలోనికి ప్రవేశించి అమ్మవారికి సమర్పించి, శోడషోపచార పూజ జరిపి అమ్మవారి అనుజ్ఞతో స్నపన మండపంలోకి ప్రవేశించి అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. అమ్మవారికి నారిమణులచే కుంకుమార్చన కూడా జరిపించి, తర్వాత హోమం పూర్తి చేసి వసంతోత్సవం వైభవంగా జరిపించారు. ఆ తదుపరి అమ్మవారికి చతురంత



సేవ నిర్వహించి, సాయంత్రం విమానక సేవ ( సర్వభూపాల వాహన సేవ) కూడా వైభవంగా నిర్వహించారు. ఈ రోజు గౌడ కులస్తుల సౌజన్యంతో నిర్వహింపబడిన ఈ రోజు కార్యక్రమాంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రధానాకర్షణగా నిలిచారు. అదేవిధంగా తెలంగాణ, వరంగల్ ఉమ్మడి జిల్లా గౌడ కుల సంఘం వారు పూజాదికములు నిర్వహించటమే గాక దాదాపు 1500 మందికి అన్నదానం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రము ఖులలో రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్, నకరకంటి మోహన్ గౌడ్, చింత రమేష్ గౌడ్, దూలం రాజేందర్ గౌడ్, దూలం పరమేశ్వర గౌడ్, చిర్ర రాజు గౌడ్, మార్క రజనీకాంత్ గౌడ్, ఎంపిటీసీ భీమగాని సౌజన్య గౌడ్, బుర్ర రవీందర్ గౌడ్, బల్లికొండ రామ్మూర్తి గౌడ్, అనేక మంది పాల్గొన్నారు.

# గ్రూప్-I పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

మొదటి పేజి తరువాయి :



శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన మాట్లాడుతూ జూన్ 9న జరిగే గ్రూప్-1 పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అభ్యర్థులు ఇబ్బంది పడకుండా తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష పాదర్శకంగా జరిగేలా కలెక్టర్, ఎస్పిలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. తగిన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని సీసీ కెమెరాలు అమర్చాలన్నారు. సెల్‌ఫోన్‌లతో పాటు ఎలక్ట్రానిక్ సంబందించిన వస్తువులను పరీక్ష కేంద్రాల్లోకి ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దన్నారు. ఓఎంఆర్ షీట్లు, ప్రశ్నపత్రాలను ఆయా పోలీస్ హెడ్ క్వార్టర్లలో తగిన బందోబస్తు మధ్య ఉంచాలని పెర్కొన్నారు. ఉదయం 10.30గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. ఉదయం 9గంటల నుండి అభ్యర్థులను కేంద్రాల్లోకి అనుమతించాలని, అభ్యర్థుల బయోమెట్రిక్ వెరిఫికేషన్ క్షున్నంగా నిర్వహించాలని సూచించారు. అభ్యర్థులు, ఇన్విజిలేటర్లు సెల్‌ఫోన్‌లు తీసుకెల్లకుండా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పరీక్షలకు సంబందించి ఎలాంటి మాస్‌కాపియింగ్, పేపర్ లీకేజి జరుగకుండా పకడ్బందీగా వ్యవహరించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా చూసుకోవాలని మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని పలు జాగ్రత్తలపై అధికారులకు టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ మహేందర్‌రెడ్డి దిశానిర్ధేశం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని 12కేంద్రాలలో మొత్తం 4412మంది అభ్యర్థులు పరీక్ష రాయనుండగా అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పెర్కొన్నారు. ఈ వీడియెకాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్పి సుధీర్ రాంనాధ్ కేకన్, అధనపు కలెక్టర్‌లు లెనిన్‌వత్స ప్‌టోప్పో, డేవిడ్, అధనపు ఎస్పి చెన్నయ్య, ఆర్డివోలు అలివేలు, నర్సింహారావు, ఆర్.సి.ఓ శ్రీనివాస రావు, ఇంటర్మీడియెట్ అధికారి సత్యనారాయణ, డిఎంహెచ్‌వో కళావతి బాయి, ఎన్‌పిడిసిఎల్ అధికారి నరేష్, ఆర్టీసీ డియం శివప్రసాద్, తొర్రూరు ఎంఆర్‌వో వినోద్, పోస్టల్‌శాఖ అధికారులు, పరీక్షల విభాగం పర్యవేక్షకులు భద్రకాళి, సిబ్బంది పాల్గొన్నారు.

# కేయూ వీసీపై విజిలెన్స్ విచారణ

### ఆదేశాలు జారీ చేసిన ప్రభుత్వం
### అకుట్ ఫిర్యాదుపై స్పందించిన విద్యాశాఖ

*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :*

గత మూడేళ్లలో కాకతీయ యూనివర్శిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ తాటికొండ రమేష్ అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని అసోసియేషన్ ఆఫ్ కాకతీయ యూనివర్సిటీ టీచర్ల సంఘం(అకుట్) ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాష్ట్ర ప్రభుత్వం శనివారం విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేసింది. జనవరిలో సీఎం రేవంత్‌రెడ్డికి, విద్యాశాఖ కార్యదర్శికి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం విజిలెన్స్ విచారణకు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

**అనేక అక్రమాలకు పాల్పడ్డారు..**

వీసీ తాటికొండ రమేష్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ అనేక అక్రమాలకు పాల్పడ్డారని ఈ సందర్భంగా అకూట్ కార్యదర్శి మామిడాల ఇస్తారి ఒక ప్రకటన విడుదల చేశారు. వీసీ రమేష్ అక్రమాలకు పాల్పడ్డారని అనేక సార్లు గతంలో కేయూ పాలకమండలికి ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని పేర్కొన్నారు. వారు స్పందించక పోవడంతో చివరకు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందని తెలిపారు. యూజీసీ నిబంధనలను తుంగలో తొక్కి 16 మంది ఫ్యాకల్టీను అడ్జంట్ ఫ్యాకల్టీగా నియమించి నెలకు రూ.8 లక్షల ప్రభుత్వ ఖజనాకు గండ కొట్టారని ఆరోపించారు. కేయూలో భూ ఆక్రమణకు పాల్పడి ఇల్లు నిర్మించుకున్న ఏఆర్ పెండ్లి అశోక్‌బాబును ల్యాండ్ కమిటీ తొలగించినా కూడా ఇప్పటి వరకు అతడిపై చర్యలు తీసుకోలేదని ఫిర్యాదులు పేర్కొన్నారు.

**అక్రమ ప్రమోషన్..**

రిటైర్ ఆయ్యే ఒక రోజు ముందు అక్రమంగా వీసీ రమేష్, అప్పటి రిజిస్ట్రార్ శ్రీనివాస్‌లు అక్రమ ప్రమోషన్లకు పాల్పడ్డారని, వీసీ సీనియర్ ప్రొఫెసర్ ప్రమోషన్‌కు సంబంధించిన ప్రొసీడింగ్స్ పూర్తి పాలక మండలి ఆమోదం లేదని, ఈ నియామకం చెల్లదని ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే వీసీ నియామకానికి పదేళ్ల ప్రొఫెసర్ అనుభవం తప్పని సరి అని యూజీసీ నిబంధనలు చేప్తున్నా గత ప్రభుత్వం నిబంధనలు విస్మరించి రమేష్‌ను వీసీగా నియమించారని తెలిపారు. అర్హత లేని వీసీ పాలనలో విద్యార్థులు, అధ్యాపకులు, నాన్ టీచింగ్ ఉద్యోగులు ఇబ్బంది పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే వీసీ తన అనర్హత కేసును వాధించడానికి సంబంధంలేని లాయర్‌కు రూ. 5లక్షలు చెల్లించారని తెలిపారు. గత నెల రోజులుగా ఎలక్షన్ కోడ్ ఉన్నప్పటికి అక్రమంగా తనకు ఇష్టం వచ్చినట్లు బదిలీలు, పాలన పదవులు చేస్తూ పక్షపాత వైఖరి ప్రదర్శించారని లేఖలో పేర్కొన్నారు. వీటి అన్నింటిపై విచారణ జరిపించాలని వీసీ రమేష్‌పై ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశంకు విజిలెన్స్ విచారణ జరిపించాలని ఆదేశాలు జారీ చేశారని అకుట్ కార్యదర్శి ఇస్తారి తెలిపారు.



**వరంగల్ వార్త**

# ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద నిరంతర నిఘా

మొదటి పేజి తరువాయి :



ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రత కోసం నిరంతర గట్టి నిఘా ఏర్పాటు చేశామని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు. సాధారణ తనిఖీలో భాగంగా శనివారం రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లోని లోక్‌సభ ఎన్నికల ఈవీఎంలను భద్రపరచిన స్ట్రాంగ్ రూములను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూముల వద్ద భద్రతా ఏర్పాట్లు, రికార్డుల నిర్వహణ, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ, తదితర ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి, వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో తహశీల్దార్ మహ్మద్ ఇక్బాల్, పోలీస్ ఎస్ఐ శ్రీకాంత్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంప్యూటర్ కోచింగ్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలి..

### -భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

*భూపాలపల్లి రూరల్, మే 18, ప్రభాతవార్త*



ఉచిత కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్యెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాల పల్లి జిల్లా కేంద్రం లోని ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పన కోసం ఉచిత కంప్యూటర్ శిక్షణ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్యెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడుతూ.. ఈ యొక్క కంప్యూటర్ ఉచిత శిక్షణను అందిస్తున్న జయశంకర్ ఫౌండేషన్ వారికి అభినందనలు తెలియజేశారు. అలాగే నిరుద్యోగ యువతి యువకులు వినియోగించు కొని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచి ంచారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతీపాల్గొన్నారు.

# పోలీస్ విధులకు ఆటకం కలిగిస్తే కఠిన చర్యలు

### -భూపాలపల్లి పోలీస్ -ఇద్దరిపై కేసు నమోదు..

*భూపాలపల్లి రూరల్, మే 18, ప్రభాతవార్త*



భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మంజూర్ నగర్ లో పోలీస్ లు విధులు నిర్వహిస్తుంటే వారికి ఆటంకం కలిగించిన గుత్తికొండ రాము మరియు గుత్తికొండ మహేష్ లపై కేసు నమోదు చేసినట్లు భూపాల పల్లి ఎస్సై సుధాకర్ తెలిపారు.

# గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి

- పరీక్షా కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి
- తగిన పోలీసు బందో బస్తు ఏర్పాటుచేయాలి
- టీఎస్పీఎస్సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జూన్ 9వ తేదీన జరగనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ ఎగ్జామ్‌కు అధికారులందరూ పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని టీఎస్పీఎస్సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి ఆదేశించారు. శనివారం గ్రూప్-1 ప్రిలిమినరీ ఎగ్జామ్‌కు సంబంధించిన ఏర్పాట్లపై అన్ని జిల్లాల కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలు, డీసీపీ, ఏసీపీలతో టీఎస్పీఎస్సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాలోని కలెక్టర్ కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్, డీఎస్‌ఓ పింకేష్‌కుమార్, ఏసీపీ పీఎస్‌ఓ అంకిత్‌కుమార్ శంక్వార్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో టీఎస్పీఎస్సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ పరీక్ష ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా కలెక్టర్లు, ఎస్పీలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠినచర్యలు తీసుకుంటామని



స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్నివసతులు కల్పించాలని పేర్కొన్నారు. తగిన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని, ఈ మేరకు సీసీకెమెరాలను అమర్చాలని సూచించారు. సెల్‌ఫోన్లతోపాటు ఎలక్ట్రానిక్ సంబంధించిన వస్తువులను పరీక్ష కేంద్రాల్లోకి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని ఆదేశించారు. ఓఎంఆర్ షీట్లు, ప్రశ్నపత్రాలను ఆయా పోలీస్ హెడ్‌క్వార్టర్లలో తగిన బందోబస్తుమధ్య ఉంచాలని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలకు వాటిని పోలీసు ఎస్కార్ట్‌తో వాహనాల ద్వారా అత్యంత జాగ్రత్తగా తీసుకెళ్లాలని, సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరేలా చూడాలని సూచించారు. జూన్ 9న 10.30గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. ఉదయం 9గంటల నుంచి అభ్యర్థులను కేంద్రాల్లోకి అనుమతించాలని, అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. అభ్యర్థులు, ఇన్విజిలేటర్లు సెల్‌ఫోన్లు తీసుకెళ్లకుండా ప్రత్యేక దృష్టి సారించాలని వివరించారు. పరీక్ష కేంద్రాల్లో కిటికీల వద్ద తగిన భద్రత సిబ్బందిని ఉంచాలని పేర్కొన్నారు. పరీక్షలకు సంబంధించి ఎలాంటి మాస్ కాపీయింగ్ పేపర్ లీకేజీ జరగకుండా పకడ్బందీగా వ్యవహరించాలని తెలిపారు. రీజనల్ కోఆర్డినేటర్స్, చీఫ్ సూపరింటెండెంట్లు పరీక్ష ముగిసే సమయం వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా మాట్లాడుతూ జూన్ 9న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష జరగనున్న నేపథ్యంలో జిల్లాలో 14పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే మొత్తం 3697మంది అభ్యర్థులు గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష రాయనున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు పరీక్షా కేంద్రాలు సీసీకెమెరాల పర్యవేక్షణలో ఉంటాయన్నారు. అదేవిధంగా పరీక్ష సమయంలో 144సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్షా కేంద్రాలకు సమీపంలో ఉండే జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, ఫర్నీచర్, టాయిలెట్స్ తదితర మౌలిక వసతులను కల్పించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల్లో మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో జనగామ ఆర్డీవో కొమురయ్య, జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, రీజనల్ కోఆర్డినేటర్ నర్సయ్య, డీఈవో రాము, వివిధ శాఖల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఉపాధి కూలీలకు గాయాలు

*బచ్చన్నపేట, మే 18 ప్రభాతవార్త :*

రోడ్డు ప్రమాదంలో ఉపాధి కూలీలకు గాయాలు అయిన సంఘటన శనివారం మండలంలోని మొండికుంట సమీపంలో జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం చిన్నరామన్‌చర్ల గ్రామానికి చెందిన గుండ శారద, కర్రె సిద్దులు, కర్రె పద్మ ఉపాధి పనులు ముగించుకుని ద్విచక్రవాహనంపై ఇంటికి వెళ్లుతున్నారు. ఈక్రమంలో జనగామ-సిద్దిపేట ప్రధాన రహదారి మొండికుంట వద్ద రోడ్ క్రాస్ చేస్తుండగా గోపాల్‌నగర్‌కు చెందిన వ్యక్తి



తమ్మడపల్లి నుంచి బచ్చన్నపేటకు వస్తుండగా ద్విచక్రవాహనంతో టీవీఎస్ వాహనాన్ని ఢీకొట్టడంతో ముగ్గురికి గాయాలు అయ్యాయి. వెంటనే వారిని స్థానికులు జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించారు. అదేవిధంగా టీవీఎస్ ఎక్సెల్‌ను ఢీకొట్టిన వ్యక్తికి ప్రాథమిక చికిత్స అనంతరం హైదరాబాద్‌కు తరలించారు. జనగామ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఉపాధి కూలీలను ఎంపీడీవో రఘురామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి బుర్ర భానుచందర్ పరామర్శించారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను ఎంపీడీఓ కోరారు.

# పల్లా జైలుకు పోవడం ఖాయం..!

- ప్రజలను చెరువులోనుంచి తీసి బావిలో వేసినట్లయ్యింది
- ముత్తిరెడ్డి పోయి పల్లా వచ్చాడు
- కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



దొంగ ఓట్లతో గెలిచిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి జైలుకు పోవడం ఖాయం అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం జిల్లాకేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో పట్టభద్రుల సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశానికి డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అధ్యక్షత వహించగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌తోపాటు అభ్యర్థి తీన్మార్ మల్లన్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ జనగామ ప్రజలను చెరువులోనుంచి తీసి బావిలో వేసినట్లయ్యిందని, దొంగ ఓట్లతో గెలిచిన పల్లా మీకు ఎమ్మెల్యే కానే కాదని, ఓడిపోయినా నైతికంగా గెలిచింది మాత్రం కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఇంతకాలం ఉన్న ముత్తిరెడ్డి పోయిందనుకుంటే ఇక పల్లా రాజేశ్వర్‌రెడ్డి వచ్చాడన్నారు. ఓట్లకోసం వచ్చే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని మూడు ఉమ్మడి జిల్లాలకు ఉన్న ఎమ్మెల్సీ పదవిని ఎందుకు వదిలేశాడో చెప్పాలని ప్రశ్నించారు. పట్టభద్రులు తన మొదటి ప్రాధాన్యత ఓటువేసి తనను ఆశీర్వదించాలని, మీ ఓటును వృధా చేయకుండా ఎప్పుడూ అండగా ఉంటానన్నారు. ఎమ్మెల్సీ బలమూరు వెంకట్ మాట్లాడుతూ ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త కష్టపడడంతో దొరల పాలన పోయిందన్నారు. దొంగ ఓట్లతోనే జనగామలో గెలువలేకపోయామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మూడునెలల ప్రజాపాలన కొనసాగాలి అంటే మల్లన్నను శాసనమండలికి పంపించాలన్నారు. జిల్లా ఎమ్మెల్సీ సమన్వయ కర్త భవాని రెడ్డి, కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న మహిళలు, యువకులు, వ్యాపారస్తులు తీన్మార్ మల్లన్న విజయంకోసం పనిచేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వ అరాచకాల గురించి ప్రజలకు తన మీడియా ద్వారా తెలియచేశారని, ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా తట్టుకుని నిలబడిన వ్యక్తి మల్లన్న అన్నారు. విద్యకు ప్రాధాన్యత ఉన్నది కాబట్టి మొదటి ప్రాధాన్యత ఓటు మల్లన్నకు వేయాలని కోరారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ కొండల్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, యూత్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బనుక శివరాజ్‌యాదవ్, పట్టణ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి, మహిళ అధ్యక్షురాలు బడికే ఇందిర, ఎన్‌ఎస్‌యుఐ అధ్యక్షుడు అభిగౌడ్, జక్కుల వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# ధరణి, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తిచేయాలి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



శనివారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ధరణి, ప్రజావాణి, మీసేవ పెండింగ్ దరఖాస్తులపై సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలన్నారు. అలాగే ధరణి పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా మీసేవా పెండింగ్ దరఖాస్తులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈక్రమంలో ప్రతీరోజు ఈ పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియపై నివేదికను సమర్పించాలని తెలిపారు. సమావేశంలో ఆర్డీఓలు కొమురయ్య, వెంకన్న, ఈడీఎం దుర్గారావు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలకు తొలగనున్న అడ్డంకులు

- ఎమ్మెల్సీ కూర రఘోత్తము రెడ్డి

*జనగామ టౌన్, మే 18 ప్రభాతవార్త :*

ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలకు అడ్డంకులు తొలగనున్నట్లు ఎమ్మెల్సీ కూర రఘోత్తము రెడ్డి తెలిపారు. శనివారం పీఆర్‌టీయు టీఎస్‌జనగామ జిల్లా శాఖ ఆధ్వర్యంలో 2023-24సంవత్సరానికి పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను పీఆర్‌టీయుటీఎస్ జనగామ జిల్లా శాఖ అధ్యక్షుడు కొల్ల మహిపాల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి, పీఆర్‌టీయుటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు, గౌరవ అతిథులు పెద్ది వెంకటనారాయణ, వసంత మెమోరియల్ ట్రస్టు చైర్మన్, ఎంఈవో భగవాన్, డాక్టర్ కల్నల్ మాచర్ల భిక్షపతి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిధిలో 10/10జీపీఏ సాధించిన విద్యార్థులకు, మండల టాపర్స్‌కు వందశాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు 170మందిని ఘనంగా సన్మానించి ప్రతిభా పురస్కారం అవార్డులు అందించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించినందుకు విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. అదేవిధంగా ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులకు సంబంధించి ఉన్న అడ్డంకులన్నీ తొలగిపోయాయని, త్వరలోనే మల్టీజోన్ 2గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పదోన్నతులు, స్కూల్ అసిస్టెంట్, ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎం పదోన్నతులు, పండిట్స్ పదోన్నతులు బదిలీలు నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లాప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి, పసునూరి సోమనారాజు, ఐ.వెంకట్‌రెడ్డి, పి.యాదగిరి, రాజా సురేందర్‌రెడ్డి, పుల్లారెడ్డి, రమేష్, దోనపాటి శ్రీనివాస్, అంజిరెడ్డి, రామచంద్రం, ఆంజనేయులు, సత్యనారాయణ, సంతోష్‌కుమార్, నరసింహులు, అనిల్‌కుమార్, శ్రవణ్, ప్రమోద్‌రెడ్డి, వెంకన్న, శ్రీనివాస్, ప్రవీణ్‌కుమార్, బికోజి, సీతారామయ్య, సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.



# రైతుల గోడు పట్టించుకోని అధికారులు

**-ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు**

*ఖానాపురం, మే 18, ప్రభాతవార్త*



కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో రైతులను నిండా ముంచుతున్న కనీసం రైతుల గోడు అధికారులు పట్టించుకోవడం లేదని ఖానాపురం ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు అసహనం వ్యక్తం చేశారు. ఖానాపురం మండలం మనుబోతులగడ్డ, బండమీదిమామిడితండా గ్రామాల్లో ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక పార్టీ నాయకులతో కలిసి ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు పరిశీలనకు వెళ్లగా స్థానిక రైతులు తరుగు పేరుతో ఇష్టరీతిలో కటింగ్ చేసునతన్నారని ఎంపిపితో తమ గోడును పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ పాఖాల సరస్సు ఆయకట్టు కింద గత 35 సంవత్సరాలుగా యాసంగి సీజన్ గాను 1010 ధాన్యాన్ని పండిస్తారని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో 1010 ధాన్యాన్ని ఏ గ్రేడ్ గా పరిగణించి ప్రభుత్వ మద్దతు ధర అందించిందని పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 1010 ధాన్యాన్ని కామన్ గ్రేడ్ కింద దింపుకుంటున్న జిల్లా స్థాయి అధికారులు నోరు మెదపకపోవడం ఏంటని ప్రశిననంచారు. కేంద్ర ప్రభుత్వమే 1010 రకం ధాన్యానికి తూనికలు, కొలతలు చేసి ఏ గ్రేడ్ కింద పరిగణించాలని తెలిపిన మిల్లర్లు తీసుకోకపోవడంతో కొనుగోలు సెంటర్లు నడిపిస్తున్నా కాంగ్రెస్ పార్టీ నాయకుల వాటా ఎంతో నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో ఒక్క బస్తాకు 40 కేజీల700 ధాన్యాన్ని మానరతమే పెట్టాలని, కానీ 42 కేజీలు పెట్టిస్తూ తరుగు పెరుగుతో మిల్లర్ల వదనదకు వెళ్లాక కటింగ్ చేస్తున్న స్థానిక కాంగ్రెస్ నేతలు వాటా ఎంతో తెలపాలని డిమాండ్ చేశారు. పాఖాల ఆయకట్టు కింద ఎనిమిది లక్షల బస్తాలు కొనుగోలు జరుగుతాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఒక్క మనుబోతులగడ్డ, బండమీది మామిడితండాలోనే 1,20,000 బస్తాలు కొనుగోలు జరుగుతాయని నేటి వరకు 5 శాతం కూడా జరగలేదని అన్నారు. రైతుల కోతలు జరిపి 20 రోజులుగా సెంటర్లలో వడ్లు పోసి కొనే నాధుడి కోసం ఎదురుచూస్తున్న పరిస్థితులు ఖానాపురం మండలంలో నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నాయకులకు భరోసా కేంద్రాలుగా తయారయ్యాయని విమర్శించారు. కొనుగోలు మగించాల్సిన కాలంలో కూడా కొనుగోళ్లకు అనుమతులు ఇస్తున్నారు. అంటే రైతుల పట్ల స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యం ఏ పాటిదో అర్ధమవుతుందని పేర్కొన్నారు. ఒక దిక్కు వర్షాలు పడుతున్నాయ్, మరోవైపు రుతుపవనాలు వచ్చేస్తుంటే అధికారులతో సమీక్ష చేసి కొనుగోళ్లు వేగవంతం చేయించే సోయి స్థానిక ఎమ్మెల్యేకు ఉందా అని ప్రశ్నించారు. రైతులను నిలువుగా ముంచుతున్న ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా రైతులను కోరారు. అక్కడే ఉన్న స్థానిక సొసైటి సీఈవో అంజనేయులతో మాట్లాడి ఇలాంటి కటింగ్ లేకుండా కొనుగోలు వేగవంతం చేస్తూ 1010రకం ధాన్యాన్ని ఏ గ్రేడ్ క్రింద పరిగణించే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, సొసైటి డైరెక్టర్ ఆబోతు అశోక్, మాజీ సర్పంచ్ వల్లపు సోమయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు తేజావత్ బాలునాయక్, రైతులు, మహిళా రైతులు పాల్గొన్నారు.




నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,
దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## వాసవి కన్యపరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు

*నర్సంపేట, మే 18, ప్రభాతవార్త*



వైశాఖ శుద్ద దశమి రోజు వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా నర్సంపేట వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దేవాలయ కమిటీ వారి ఆధ్వర్యంలో అమ్మవారికి ఉదయం అష్టోత్తర ఘట గోక్షిర, పవిత్ర నది జలాలతో అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారి అలంకరణ చేసిన ఆసవి హోమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంచూరు కృష్ణమూరినత, నాగమల్ల కృష్ణమూర్తి, శింగిరికొండ మాధవశంకర్, వంగేటి గోవర్ధన్, వేముల రాజు, బ్రాహ్మణపల్లి సుమన్, గరెపల్లి శ్రీనివాస్, బాదం విజయ్, దొడ్డ రవీందర్, చకిలం కృష్ణమూర్తి మాదర రవీందర్, శింగిరికొండ రజిని, ఆర్యవైశ్య మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## పిఏసిఎస్ నర్సంపేట చైర్మన్‌ను కలిసిన పలువురు నాయకులు

*నర్సంపేట, మే 18, ప్రభాతవార్త*



నూత నంగా పిఏసిఎస్ నర్సంపేట చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బొబ్బాల రమణారెడ్డికి డిసిబి బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించారు. నర్సంపేట నియోజకవరనగ కన్వీనర్ వరంగల్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తక్కలపల్లి రవీందర్‌రావు, మహేశ్వరం మాజీ సర్పంచ్ మాడుగుల నిరంజన్‌రెడినడ, వరంగల్ డిసిసి బ్యాంక్ సీఈవో వాజీర్‌సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి వేడుకలు

*నల్లబెల్లి, మే 18, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం మండల సంఘం ఆధ్వర్యలో కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు నీలా వెంకటేశ్వర్లుగుప్తా ఇంట్లో వాసవి జయంతి వేడుకలను నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు సకల అభిషేకాలు నిర్వహించారు. పురోహితులు శ్రీనివాసశర్మప్రసాద వితరణ చేపట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు గందె శ్రీనివాస్‌గుప్తా, మాజీ అధ్యక్షుడు పురం బద్రీనాథ్, కార్యదర్శి గంగిశెట్టి నాగభూషణ్, కోశాధికారి మురికి మనోహర్రావు, పట్టణ సంఘం అధ్యక్షుడు మురికి రవీందర్‌గుపానత, యువజన సంఘం అధ్యక్షుడు రామిని సంతోష్, గంగిశెట్టి శ్రీనివాస్, నీలా శ్రీనివాస్, రామిని నాగరాజు, బచ్చు కిరణ్‌కుమార్, శివరాత్రి శ్రీనివాస్, పుల్లూరి శివప్రసాద్, సతీష్, శ్రీరాజ్, మల్యాల రమేష్, ప్రవీణ్, వెంకటేష్, ప్రసాద్‌తో పాటు వైస్ ఎంపిపి గంగ శ్రీలత, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## గురుస్వామి బొట్ల నాగరాజుకు అఖిలభారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ ఆధ్వర్యంలో అవార్డు

*నర్సంపేట, మే 18, ప్రభాతవార్త*

పట్టణంలోని శ్రీధర్మశాస్త అయ్యప్పస్వామి దేవాలయం గురుస్వామి బొట్ల నాగరాజుకు అరుదైన గౌరవం దక్కింది. దేశవ్యాప్త అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచారసభ ఆధ్వర్యంలో ప్రతీ ఏటా అయ్యప్పస్వామి ధర్మప్రచారం, పూజా కార్యక్రమాల్లో పాల్గొనే గురుస్వాములకు ఉత్తమ గురుస్వామి పురస్కారం అందించే కార్యక్రమంలో ఈ ప్రాంతానికి చెందిన నాగరాజుకు ఉత్తమ అయ్యప్ప గురుపురస్కార్ అవార్డు రావడం నర్సంపేట అయ్యప్పస్వామి దేవాలయానికి వన్నె తెచ్చింది. ఇటీవల కేరళ శభరిమలై అయ్యప్పస్వామి సన్నిధానంలో అఖిలభారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఆధ్వర్యంలో జరిగిన ఉత్తమ గురుపురస్కార్ కార్యక్రమంలో ఏబివిపి రాష్ట్ర అధనయక్షుడు బేతి తిరుమల రావు చేతుల మీదుగా నర్సంపేట ఆలయ ప్రధాన అర్చకులు దేవేశ్‌మిశ్రా, ఆలయ ఇంచార్జి రాముల సమక్షంలో పురస్కారాన్ని అందుకున్నారు.

## వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో గరుడ హోమం

*నర్సంపేట, మే 18, ప్రభాతవార్త*



స్థానిక నర్సంపేట పట్టణం ద్వారకపేట గ్రామంలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం బ్రహ్మోత్సవాలలో గరుడ హోమం ఆలయ చైర్మన్ గంధం నరేందర్‌గుప్తా ఆధ్వరనయంలో ప్రధాన అర్చకులు ఆరుట్ల వెంకటాచార్యులు, శ్రీధర్ ఆచార్యులు, బృందం పూజానిర్వహణలో నిత్యావిధి నితనయం హోమం, గరుడ దివాసము, ద్వజారోహణము, గరుడ హోమ బలిహారణములో కైకరియా పూజలతో దంపతులు గందం వీరభనరదయ్య లక్ష్మి గంధం బిక్షపతి హేమలత గాండ్లోజు రాజమౌళి సుభద్ర తాటికొండ కిరణ్ లావణ్య శింగిరికొండ రామ్‌రాజ్ అరుణ మోతి నరేందర్‌రెడ్డి నీరజ బోనాల బిక్షపతి రజిత మోతె భూపాల్‌రెడ్డి సవిత మోతె ఇంద్రసేనారెడ్డి హైమావతి పావని శ్రీనివాస్ అమల పూజలో పాలొనగనగా సంతాన ప్రాప్తి నిమిత్తం 10మంది మహిళలు, పలు గ్రామాల నుండి ఆలయ గజ స్థంభం ఎదురుగా గరుడహోమం పటంకి కైంకర్య తాంత్రిక పూజలతో చేయగా మహిళలు ఆనందోత్సవాలతో ప్రసాదం స్వీకరించగా పూజలు కోర్చున్న దంపతులకు నూతన వస్త్రాలతో స్వామివారి చిత్రపటాన్ని బహూకరిస్తూ అన్నదానం నిర్వహించారు. వెయ్యి మంది భక్తులు పైగ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలి

*దుగ్గొండి, మే 18, ప్రభాతవార్త*

గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేవిధంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పాటుపడాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని గిర్నిబావి పార్టీ కార్యాయలంలో శనివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందన్నారు. నల్లగొండ, ఖమ్మం, వరంగల్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన పరిచేవిధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, మండల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి శానబోయిన రాజ్‌కుమార్, గుండెకారి రంగారావు, అంబిరి రమేష్, కక్కెర్ల ప్రమోద్‌కుమార్, బొంతల సాయికుమార్, పొగాకు బాలకృష్ణ, కుమార్, రమేష్, చాంద్‌పాషా, శ్రీకాంత్, శంకర్, మోహన్‌రావు, మోహన్, రాజు, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# శభాష్... కాంపెల్లి సిస్టర్స్

- చదువులో రాణిస్తున్న సరస్వతి పుత్రికలు
- అక్క బాటలోనే చెల్లెలు...
- తల్లిదండ్రుల తోడ్పాటుతో విద్యలో రాణిస్తున్న అక్కాచెల్లెళ్లు
- వైద్యవృత్తే కీలకమంటున్న కాంపెల్లి తన్మయి, కిరణ్మయి
- మెడికల్‌లో 278వ ర్యాంకు సాధించిన కాంపెల్లి కిరణ్మయి




TS EAPCET-2024

**పాల్వంచ, మే 18 – ప్రభాతవార్త:**
"ఆ ఇద్దరు అక్కాచెల్లెళ్లు సరస్వతి అంశతో పుట్టినవారే అని చెప్పక తప్పదు... ఒకరిని మించి మరొకరు అన్నట్లుగా చదువులో రాణిస్తూ అందరితో శభాష్ అనిపించుకుంటున్నారు.. తమ తల్లిదండ్రులకు ఎంత పేరూ పలుకుబడి ఉన్నా కానీ తాము సాధిస్తున్న మార్కులు, ర్యాంకులతో వారిని కన్న తల్లిదండ్రులు ఇప్పుడు అందరినోట నానుతున్నారు... అక్క బాటలోనే చెల్లెలు... వారిద్దరూ పదో తరగతిలో పదికి పది జీపీఏలు సాధించారు... ఇక ఇంటర్‌లో అయితే వెయ్యి మార్కులకు 970కి పైగా మార్కులు తెచ్చుకున్నారు... ఎంసెట్ మెడికల్‌లో కూడా ఇద్దరూ మంచి ర్యాంకర్లు అయ్యారు... ఇప్పుడు అక్క ఎంబీబీఎస్ చేస్తుంటే... చెల్లెలు కూడా ఎంబీబీఎస్ చేయాలన్నదే తన లక్ష్యం అంటూ తన ర్యాంకు ద్వారా నిరూపించింది..." ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి...

చదువే పునాదిగా... విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు నినాదాన్ని నిజం చేస్తూ చదువులో సరస్వతి పుత్రికలుగా రాణించి పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు పాల్వంచకు చెందిన కాంపెల్లి కనకేష్ పటేల్, సంధ్య దంపతుల కుమార్తెలు కాంపెల్లి తన్మయి, కాంపెల్లి కిరణ్మయిలు... విద్యార్థికి ఆది గురువులు తల్లిదండ్రులు... తల్లిదండ్రులు అందించే తోడ్పాటును తమ లక్ష్యానికి అనుకూలంగా మలుచుకొని విద్యాబుద్ధుల్లో అత్యుత్తమంగా రాణించడం విద్యార్థి లక్షణం. ఆస్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనం కాంపెల్లి సిస్టర్స్ చదువులో నేటిమేటిగా రాణిస్తున్న కాంపెల్లి తన్మయి, కిరణ్మయిల చదువుల ప్రస్తానాన్ని ఓసారి పరిశీలిస్తే కాంపెల్లి తన్మయి పటేల్ రెజీనా కార్మిల్ కాన్వెంట్ పాల్వంచలో 10వ తరగతిలో 10/10 జీపీఏ, ఇంటర్మీడియట్ నాగోల్ శ్రీచైతన్య జూనియర్ కాలేజీలో చదివి వెయ్యికి 974 మార్కులు సాధించింది.



ప్రస్తుతం ఖమ్మం మమత మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం విద్యనభ్యసిస్తుంది. అక్క బాటలో తన్మయి చెల్లి కిరణ్మయి పటేల్ చదువే మైలురాయిగా దూసుకుపోతోంది. కిరణ్మయి పటేల్ రెజీనా కార్మెల్ కాన్వెంట్‌లో పదవ తరగతి విద్యనభ్యసించి 10/10 గ్రేడ్ పొందింది. ఇంటర్మీడియట్ హైదరాబాద్ శ్రీచైతన్య జూనియర్ కాలేజీలో బాచుపల్లిలో చదివి వెయ్యికి 973 మార్కులు సాధించింది. టీఎస్ ఎంసెట్ మెడికల్ విభాగంలో 278 ర్యాంకుతో వైద్య విద్యను అభ్యసించేందుకు సిద్ధమవుతోంది.

విద్యలో టాపర్లుగా నిలుస్తున్న కాంపెల్లి సిస్టర్స్‌ను పలువురు ఆదర్శంగా తీసుకుంటున్నారు. పాల్వంచ ప్రముఖుల నుంచి ప్రశంసలు పొందడం గర్వకారణంగా ఉందని తన్మయి , కిరణ్మయిలు తెలిపారు.



## ఎంసెట్ ఫలితాల్లో వెలాసిటి ర్యాంకుల విజయకేతనం

**ఖమ్మం విద్యావిభాగం, మే 18, ప్రభాతవార్త:**
శనివారం ప్రకటించిన టిఎస్ ఎంసెట్ ఫలితాల్లో వెలాసిటి జూనియర్ కళాశాలకు చెందిన రెగ్యులర్, షార్ట్ టర్మ్ కోచింగ్ తీసుకున్న విద్యార్థినీ, విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. వీరిలో పి.రమాదేవి 3396, కె.అనుష4679, సిహెచ్.లాస్య4866, వి.వాణి 4857, డి.రాహుల్ 5968, వి.నిఖిలేష్ 6356, ఎస్‌కె.సోహన్ అఫ్రోజ్ 6926, ఎల్.హేమంత్‌సాయి7564, ఆర్.జస్విత్ కుమార్ 8245, వి.రజిని 9456, ఎండి.హసీనా 10,432, ఎస్.లక్ష్మినవ్యశ్రీ 11850, బి.రవి 11986, జి.వెంకటేష్ 12459, ఆర్.సంతోష్ 13246, బి.శ్రివేణి 13654, ఎ.నిహారిక 14686, కె.నిషిత 15747, జె.జీవని 16878, మొదలైన ఎన్నో ఉత్తమ ర్యాంకులు సాధించారు. 50వేల లోపు ర్యాంకులు సాధించినవారు 53మంది కలరు. ఇంతటి గొప్ప ర్యాంకులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను కళాశాల అకడమిక్ డీన్ మహ్మద్ యాకూబ్, చైర్మన్ శ్రీ శెట్టి లక్ష్మణ్‌రావు, కరస్పాండెంట్ మల్లోలు రవి, ప్రిన్సిపాల్స్ సిహెచ్ వెంకట్, తోటశ్యామ్ అధ్యాపకబృంద అభినందించారు. సహాకరించిన విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎంసెట్ ఫలితాల్లో హార్వెస్ట్ కాలేజీకి ఉత్తమ ర్యాంకులు

**ఖమ్మం విద్యావిభాగం, మే 18, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ప్రకటించిన ఎంసెట్ ఫలితాల్లో తమ విద్యార్థినీ, విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచి మంచి ర్యాంకులు సాధించినట్లు హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల యాజమాన్యం తెలిపింది. 2023-24 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్రంలో ఇంజనీరింగ్,అగ్రికల్చర్,ఫార్మసీ చదువుకొనుటకు నిర్వహించే ప్రవేశ పరీక్ష టిఎస్‌ఎంసెట్ ఈనెల 7వ తారీఖు నుండి 11వ తారీఖు వరకు నిర్వహించగా శనివారం ఫలితాలు విడుదలయ్యాయి. తమ కళాశాల నుండి ఇంజనీరింగ్ విద్యకుగాను 175 మంది విద్యార్తినీ, విద్యార్థులు పరీక్ష వ్రాయగా కె.ప్రణయ్ సంజన్ 684 ర్యాంకు సాధించి కళాశాల అగ్రస్థానంలో నిలిచారని తెలిపారు. జి.చిన్మయి 695 ర్యాంకు, వి.జస్వంత్ 723 ర్యాంకు, జి.రాజ్‌వర్ధన్ 900వ ర్యాంకు, ఎన్.అనీష్ 1156 ర్యాంకు, ఆర్.సాయి సంజయ్ 1197వ ర్యాంకు, వి.విష్ణుతేజ 1483 ర్యాంకులు సాధించారని వారు వివరించారు. ఎంపిసి విభాగంలో 5వేలలోపు 24మంది, 10వేల లోపు36మంది, 20వేలలోపు 54మంది ర్యాంకులు సాధించారన్నారు. వివిధ కేటగిరీలలో 30వేల లోపు ర్యాంకు వచ్చిన వారికి టాప్ కళాశాలల్లో సీటు సాధించే అవకాశం ఉందన్నారు. బైపిసి విభాగంలో తమ కళాశాల నుండి 30మంఇ విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షకు హాజరవ్వగా కె.ప్రియతమ్ 371వ ర్యాంకు సాధించి కళాశాల అగ్రస్థానంలో నిలిచారన్నారు. ఎస్.గోకుల్ కిషోర్‌రెడ్డి 882వర్యాంకు, ఎమ్.నవదీప్ 984వ ర్యాంకు, జి.హేమసాయి 1234వ ర్యాంకు, కె.షారోన్ పెర్సిన్ 3355 ర్యాంకులు సాధించారన్నారు. బైపిసి విభాగంలో 5వేల లోపు 5గురు,10వేల లోపు 11మంది, 15వేల లోపు ర్యాంకులు 20 మంది సాధించారన్నారు.శనివారం హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్,ప్రిన్సిపల్ ఆర్.పార్వతిరెడ్డిలు విద్యార్థినీ, విద్యార్థులను అభినందించి భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించాలని అభిలషించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకబృందం పాల్గొన్నారు.

# ప్రిలిమ్స్ పరీక్షకు పటిష్టచర్యలు చేపట్టాలి

- చైర్మన్ మహేందర్‌రెడ్డి

**కొత్తగూడెం కలెక్టరేట్, మే18 – ప్రభాతవార్త:**
గ్రూప్1 సివిల్స్ ప్రిలిమినరి పరీక్ష నిర్వహణకు పటిష్ట చర్యలు చేపట్టాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్‌సీ) చైర్మన్ మహేందర్‌రెడ్డి అన్నారు. జూన్9న ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తున్న గ్రూప్ పరీక్ష నిర్వహణపై అన్ని జిల్లాల అధికారులతో రాష్ట్రవ్యాప్త వీడియో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో చైర్మన్ మాట్లాడుతు పరీక్షను ప్రశాంత వాతావంణంలో పారదర్శకంగా నిర్వహించేలా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు అవసంమైన సదుపాయాలను కల్పించాలన్నారు. పరీక్షా నిర్వహణకు నిఘా వ్యవస్థ, సీసీ కెమెరాల పర్యవేక్షణ ఏర్పాటు చేసుకోవాలని, పరీక్షా



కేంద్రాల వద్ద బందోబస్తును కల్పించాలన్నారు. పరీక్షా కేంద్రాల పరిసరాలు, భవన నిర్మాణాల చుట్టు తగిన నిఘాను కల్పించాలన్నారు. మాస్‌కాపియింగ్, పేపర్ లీకేజీలు చోటు చేసుకోకుండా పకడ్బందీగా వ్యవహారించాలన్నారు. పరీక్ష ముగిసే వరకు రీజినల్ కోఆర్డినేటర్స్ చీఫ్ సూపరింటెండెంట్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా, వైద్యసిబ్బంది కేంద్రాల్లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల మాట్లాడుతు... పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిబంధనలకు అనుగుణంగా గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షను నిర్వహించేలా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. జిల్లావ్యాప్తంగా 8,875మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నారని వీరికి 21 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిలేదని, అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖి చేసిన తరువాతే కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. పరీక్షా తేదిన ఉదయం 9గంటల నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించాలని, 10గంటలకు పరీక్షా కేంద్రాల గేట్లను మూసివేయాలన్నారు. ఎటువంటి తప్పిదాలకు ఆస్కారమివ్వద్దని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలుంటాయన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు కొనసాగుతాయన్నారు. దివ్యాంగులకు ప్రత్యేక గదులను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, లైట్లు, ఫ్యాన్లు, మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. అభ్యర్థులకు ఇబ్బందులు లేకుండా సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఈనెల 22న హైదరాబాద్‌లో బయోమెట్రిక్ విధానంపై పోలీసు అధికారులకు శిక్షణా కార్యక్రమం ఉంటుదన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ వేణుగోపాల్, రీజినల్ కోఆర్డినేటర్ జగన్‌మోహాన్‌రాజుతో కలిసి కలెక్టరేట్‌లోని స్ట్రాంగ్‌రూంను పరిశీలించారు.

## ఈవిఎం స్ట్రాంగ్ రూంలను తనిఖీ చేసిన రిటర్నింగ్ అధికారి

**ఖమ్మం, మే 18, ప్రభాతవార్త:**
ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్‌లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ ఈవిఎం స్ట్రాంగ్ రూంలను ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ శనివారం తనిఖీలు చేశారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఈవిఎంల భద్రతకు అన్ని జాగ్రత్తలు చేపట్టాలని అయన అన్నారు. ఖాళీగా ఉన్న వెంటిలేటర్, కిటికీలను ఇటుకలతో మూసివేయాలన్నారు. వర్షపు జల్లులు లోనికి రాకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. స్ట్రాంగ్ రూంల భవనంపై స్లాబ్‌ను పరిశీలించారు. వర్షపునీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు అప్రమత్తంగా వుంటూ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. సిసి కెమెరాలను పరిశీలించారు.ఎల్ఇడి స్క్రీన్‌పై 7 సెగ్మెంట్ల, పోస్టల్ బ్యాలెట్ల స్ట్రాంగ్ రూంల వ్యూను పరిశీలించారు.

భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు.

రిటర్నింగ్ అధికారి తనిఖీ సందర్భంగా ఆర్అండ్‌బి బిఎస్ఇ శ్యామ్‌ప్రసాద్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహమూది, అర్అండ్‌బి ఏఇఇ విశ్వనాథ్,ఖమ్మం రూరల్ మండల తహశీల్దార్ రాంప్రసాద్, ఎంపిఓ రాజారావు, అధికారులు తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి

**-ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య**

బయ్యారం,మే18,ప్రభాతవార్త




ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో వరంగల్, నల్గొండ, ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పిలుపునిచ్చారు. శనివారం ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలో సొసైటి అధ్యక్షుడు మూల మధుకర్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి బయ్యారం మండలం నుండి భారీ మెజార్టీ అందించాలని గ్రాడ్యుయేట్‌లను కోరారు. నిరుద్యోగ యువతి యువకులు పట్టభద్రుల ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆగిరెడ్డి మునసయ్య, ప్రవీణ్‌నాయక్, నాయిని శ్రీనివాస్, వెల్బుల శ్రీనివాస్, వెంకటపతి, గ్రాడ్యుయేట్ ఓటర్లు పాల్గొన్నారు.

## దిశ విలేఖరిపై దాడిని ఖండించిన ఎమ్మెల్యే కనకయ్య

బయ్యారం,మే18,ప్రభాతవార్త



బయ్యారం దిశ విలేఖరిపై ఈ నెల 13న పోలింగ్ రోజు జరిగిన దాడి అమానుషం అని ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శనివారం మండలంలోని వివిటి ఫంక్షన్‌హాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి ఫోర్త్ ఎస్టేట్‌గా ఉన్న విలేఖరులపై దాడులు చేయడం సరైన పద్ధతి కాదని దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. మండలంలో ఏ సంఘటన చోటుచేసుకున్నా ఇరువురు సామరస్యంగా పరిష్కరించుకోవాలని అలా కాకుండా ఎన్నిక నియమనిబంధనలు ఖాతరు చేయకుండా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం హేయమైన చర్య అన్నారు. సమాజంలో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోవడం దురదృష్టకరం అన్నారు. బాధితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, భూక్య ప్రవీణ్‌నాయక్, వెంకటపతి, శ్రీను, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్స్ ప్రారంభం కంటే ముందే యూనిఫామ్స్ సిద్ధం చేయాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మే18,ప్రభాతవార్త



ఈ యేడాది స్కూల్స్ ప్రారంభం కాకముందే విద్యార్థిని విద్యార్థుల యూనిఫామ్స్ సిద్ధం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. శనివారం ఆయన ఏకరూప దుస్తుల స్టోరేజ్ పాయింట్‌ను సందర్శించి మాట్లాడుతూ మండలాల వారిగా టిఎస్‌సివో సహకారంతో క్లాత్‌ను కటేచేసి వీలైనంత త్వరగా అన్ని మండలాలకు పంపించాలని ఆదేశించారు. మండలాల వారికి పంపించే క్రమంలో రూట్‌మ్యాప్ ప్రకారంగా పంపించాలన్నారు. యూనిఫామ్స్ స్టిచ్చింగ్ అండ్ డిస్ట్రిబ్యూషన్ అంశాన్ని ఎంఈవోలు ఎంఎన్‌ఓలు, ఎంఐఎస్‌లు, సిఓలు, సిఆర్‌పిలు విద్యార్థిని విద్యార్థులకు ఒక్కోజత యూనిఫాం అందేవరకు పర్యవేక్షించాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హండ్‌లూమ్స్ అడిషనల్ డైరెక్టర్ రాఘవరావు, సిఎంఓ చంద్రశేఖర్ ఆజాద్, డిఎస్ఓ అప్పారావు సబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధన మహోత్సవాలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్డులో రాజుపేట నందు గల శ్రీరామ గాయత్రి ఆలయంలో శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధన మహోత్స వాలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త ముగద రామబ్రహ్మాచారి మాట్లాడుతూ ... శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారు వైశాఖ శుద్ధ దశమి రోజున సజీవ సమాధి అయిన పర్వదినం సందర్భంగా ఈ మహోత్సవం నిర్వహించుకోవడం జరిగిందని అన్నారు. స్వామి వారు చెప్పిన కాల భవిష్యత్తును స్వామి వారి కాల జ్ఞాన పత్రికలో వివరించినట్లు స్పష్టం చేశారు. కాలజ్ఞానంలోని విషయాలను విన్న వారికి, చదివిన వారికి, వ్రాసిన వారికి, ప్రకటన చేసిన వారికి, ప్రకటన చేసిన వారికి ఆయురారోగ్య, అఖండ ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని తెలిపారు.

## చినుకు పడితే చాలు కంచనపల్లి రోడ్డు అంతా జలమయం

రఘునాథపల్లి, మే 18 ప్రభాతవార్త :



చినుకుపడితే చాలు మండలకేంద్రంలోని కంచనపల్లి వైపు వెళ్లే ప్రధాన రోడ్డు జలమయంగా తయారై వాహనదారులు ఇబ్బందులు పడుతూ ప్రమాదాలకు గురువుతున్నా కూడా ఏ ఒక్క అధికారి గానీ ప్రజాప్రతినిధి పట్టించుకున్న పాపాన పోలేదు. దీంతో అధికారులు, ప్రజాప్రతినిధుల తీరుపట్ల స్థానికులు, వాహనదారులు తిట్లపురాణం అందుకుంటున్నారు. నిత్యం మండలకేంద్రంలోని ఇదేరోడ్డుపై నుంచి కంచనపల్లి, శివాజీనగర్, మల్లంపల్లి, ఎల్లారెడ్డిగూడెం, బాణాజీపేట, గబ్బెట, కన్నాయిపల్లి, కోడూరు, రామన్నగూడెం, పాలకుర్తి, తొర్రూరు వంటి గ్రామాలకు చెందిన వందలాది మంది ప్రజలు వాళ్ల అవసరాల నిమిత్తం ఈదారి గుండానే ప్రయాణం చేస్తూ ఉంటారు. ఎప్పుడూ ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని నిత్యం ఈ రోడ్డు గుండా ప్రయాణించే వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక బాటసారుల పరిస్థితి అంటారా అసలు చెప్పనక్కర్లేదు. వర్షం కురిసిన ప్రతీ సారి వాహనదారులు, బాటసారులు ఎన్ని ఇబ్బందులు పడుతున్నా కూడా ఆర్ అండ్ బి అధికారులు కానీ ప్రజాప్రతినిధులు కానీ ప్రజాసమస్యలపట్ల దృష్టి సారించకపోవడం పట్ల వాళ్లకు ఎంత శ్రద్ధ ఉందో మనం అర్థం చేసుకోవచ్చు. వర్షంపడి రోడ్డు అధ్వాన్నంగా మారుతున్న తీరుపై మండలకేంద్రానికి చెందిన కొందరు సామాజిక కార్యకర్తలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినాకూడా అధికారుల తీరులో చలనం లేదు. దీంతోస్థానికులు వాహనదారులు అధికారుల తీరుపట్ల ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. జిల్లా కలెక్టర్ దీనిపై దృష్టిసారించి స్థానికులు, వాహనదారులు ఎదుర్కొంటున్న సమస్యపట్ల పరిష్కారం చూపాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## పాఠశాలల మరమ్మతులు పూర్తి చేయాలి

బచ్చన్నపేట, మే 18 ప్రభాతవార్త :

మండలంలోని ఆయా గ్రామాలలో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో రఘురామకృష్ణ ఆదేశించారు. శనివారం మండలంలోని చిన్నరామన్‌చర్ల పాఠశాలలను ఆయన సందర్శించి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలలుగా ఎంపికైన గ్రామాల్లో పనులు మరింత వేగవంతం చేయాలన్నారు. నిర్ణీత సమయానికి పనులు పూర్తి అయ్యేలా సంబంధిత ప్రధానోపాధ్యాయులు దగ్గరుండి పనులు పూర్తి చేయించాలన్నారు. ఆయన వెంట నోడల్ అధికారి మూర్తి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కోన రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.



# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

**-పలువురిపై కేసు నమోదు**

మహబూబాబాద్,మే18,ప్రభాతవార్త



మండలంలోని ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విస్తృతంగా తనిఖీలు నిర్వహించినట్లు ఎక్సైజ్ సీఐ చిరంజీవి తెలిపారు. మండలంలోని ఈదులపూసపల్లి, సీత్లాతండా, వేంనూరు, చిన్నలింగ్యాతండాలలో గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసులు శనివారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 15లీటర్ల నాటుసారా, 500లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. 360కిలోల బెల్లం, 15కిలోల పటిక, మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. నాటుసార కాస్తున్న ధరంసోత్ లక్ష్మణ్, అజ్మీర ప్రవీణ్, అజ్మీర నవీన్, బానోత్ అనిల్‌లపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. పీడీయాక్టు కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ దాడుల్లో ఎస్సై అశోక్‌కుమార్, హెడ్‌కానిస్టేబుల్ మధు, యాదగిరి, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## నిజాలు రాస్తే దాడి చేస్తారా

**-జర్నలిస్టుపై దాడి అమానుషం**

**-బిజెపి జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరరావు**

మహబూబాబాద్,మే18,ప్రభాతవార్త



సమాజంలో జరిగే నిజాలు రాస్తే అట్టి విలేఖరులపై దాడులు చేయడం ఏంటని బిజెపి జిల్లాపార్టీ అధ్యక్షుడు యలమంచిలి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఇటీవల దిశ జర్నలిస్టుపై దాడి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇసుక మాఫియాను అడ్డుకోవడానికి ప్రయత్నించిన జర్నలిస్టుపై దాడులు చేస్తుంటే అధికార యంత్రాంగం ఏం చేస్తుందని ప్రశ్నించారు. విలేఖరుల హక్కులను హరించడం ఎంతవరకు సమంజసం అన్నారు. విలేఖరులపై జరుగుతున్న దాడులను సభ్యసమాజం, మేధావులు, అధికారులు, నాయకులు ఖండించాలన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై పోలీసులు చర్యలు తీసుకోని విలేఖరి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వాలన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం

మరిపెడ,మే18,ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించినట్లైతే సీజనల్ వ్యాధుల నుండి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని మరిపెడ పిహెచ్‌సి వైద్యాధికారి రవి అన్నారు. శనివారం మండల కేంద్రం లోని ఆరోగ్యకేంద్రంలో ఆయన మాట్లాడుతూ వర్షా కాలం సమీపిస్తున్నందున ప్రతి ఒక్కరు ఉండే ఇంటితోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మురుగునీరు నిలిచినచోట కిరోసిన్‌గాని, ఆయిల్‌బాల్స్‌గాని వేయాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలన్నారు. భోజనం చేసే ముందు చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలన్నారు.

# ప్రశ్నించే గొంతుకకు మద్దతు ఇవ్వండి

<u>నెల్లికుదురు,మే 18, ప్రభాతవార్త</u>

రాబోవు వరంగల్..నల్గొండ..ఖమ్మం ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రేస్ పార్టీ,వామనక్షాలు బలపరుస్తున్న ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మద్దతు ఇవ్వండని కాంగ్రేస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్, నెల్లికుదురు పట్టణశాఖ అధ్యక్షులు రత్నపురం యాకయ్యలు పిలుపునిచ్చారు.శనివారం ఈ మేరకు తీన్మార్ మల్లన్నకు మద్దతుగా ఎమ్మెల్సీ ఓటర్లను కలుసుకుంటూ మద్దతు ఇవ్వాలని అభ్యర్ధించారు. ఈ కార్యక్రమంలో వరిపెల్లి పూర్ణచందర్, వెన్నం క్రాంతిరెడ్డి,పులి శ్రీను, గుగులోతు నరేష్,బాస్కర్‌నాయక్,ఎచ్ మల్లేష్, వీరన్న నాయక్,ఎచ్ రవి,బత్తిని మల్లయ్య, సంతోష్,సురేష్,సతీష్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.



**నర్సింహులపేట :** రానున్న పట్టబద్రుల ఎన్నికల్లో వరంగల్.. నల్గొండ.. ఖమ్మం ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రేస్ పార్టీ,వామనక్షాలు బలపరుస్తున్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్ పిలుపునిచ్చారు. శనివారం ఎమ్మెల్యే రామచంద్రునాయక్ ఆదేశాల మేరకు మండలంలోని పడమటిగూడెం, వంతడుపల, గోపాతండ, కొమ్ములవంచ గ్రామాల్లో పట్టబద్రులను కలిసి ఓట్లను అభ్యర్ధించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు రాజశేఖర్,జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ఇరి లింగారెడ్డి వివిద గ్రామ పార్టీల అధ్యక్షులు ఉప్పలయ్య, రామకృష్ణ, రాజేందర్, నాయకి, కమటం వెంకన్న, మల్లయ్య, యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు సతీస్‌గౌడ్, దేవిలాల్, యాకన్న, శ్రీకాంత్, ఉపేందర్, రామన్న, రమేష్, అనీల్, ప్రకాష్, ఉపేందర్, సోమిరెడ్డి,మహబూబ్‌పాష తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## అభివృద్ధి పనులు పూర్తి చేయాలి : ఎంఈఓ

<u>నెల్లికుదురు,మే 18, ప్రభాతవార్త</u>



వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పున:ప్రారంభమయ్యేలోపు అమ్మ ఆదర్శపాఠశాలల్లో చేపడుతున్న పాఠశాల అభివృద్ధి పనులు పూర్తిచేయాలని స్థానిక ఎంఈఓ గుగులోతు రాము అన్నారు.శనివారం మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాలలుగా ఎంపికైన అయా పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను అర్‌అండ్‌బి డిఈఈ రాజేంద్రాతో కలిసి పడమటిగడ్డ తండ, కుంటతండ ,దూపతండ,కొత్తూరు తండ, ఎర్రబెల్లిగూడెం ,కాచికల్,ే ంగడితండ, బడితండ, వరంబండ తండ, రామన్నగూడెం పాఠశాలలో పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మండలంలో 31 పాఠశాలలు అమ్మ ఆదర్శ పాఠశాలలుగా ఎంపికై అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, అయా పాఠశాలల్లో తాగునీటి వసతి,మరుగుదొడ్లు,విద్యుత్ సౌకర్యం తదితర సౌకర్యాలను పరిశీలించామన్నారు.ఈ కార్యక్రమంలో అర్‌అండ్‌బి ఏఈఈ రాజు,ఆదర్శ పాఠశాలల ఎచ్‌ఎంలు,అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ చైర్మెన్లు,ఎంఐఎస్ కోఆర్డీనేటర్ మస్కపురి సుధాకర్,సిఆర్‌పి కవిత తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై జీలుగ విత్తనాలు

<u>నెల్లికుదురు, మే 18, ప్రభాతవార్త</u>



మండలంలోని అగ్రోస్ సేవా కేంద్రాలతోపాటు ప్రాథమిక సహకార సంఘాల్లో సబ్సిడీపై జీలుగ,జనుము విత్తనాలు అందుబాటులో పంపిణీకి సిద్దంగా ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి నెలకూర్తి రవీందర్‌రెడ్డి రైతులకు సూచిస్తూ పంపిణీని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించాలంటే రైతులు వారివారి వ్యవసాయ క్షేత్రాల్లో భూమిని సారవంతం చేసెటటువంటి ఈలాంటి విత్తనాలు చల్లుకున్న అనంతరం దుక్కులు చేసుకోవడం మంచిదన్నారు.జీలుగ విత్తనాలు 30కేజిల భస్తా ధర సబ్సిడితో కలిసిరూ.1116,జనుమ విత్తనాలు 40కేజీల భస్తా సబ్సిడితో కలిపి రూ.1448గా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.విత్తనాలు కావాలనుకున్న రైతులు తమ అదార్ కార్డు,పట్టాపాసు పుస్తకం జీరాక్సులను తీసుకుని అయా కేంద్రాల ద్వార కొనుగోలు చేసుకోవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓలు,నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## దాన్యం తడువకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

<u>నర్సింహులపేట, మే 18, ప్రభాతవార్త</u>

రైతులు దాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన దాన్యంను తడువకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక తహశీల్దార్ నాగరాజు అన్నారు. శనివారం మండలంలోని ముంగిమడుగు,వంతడుపల గ్రామాల్లో దాన్యం కొనుగోలు చేస్తున్న ఐకేపి కొనుగోలు కేంద్రాలను ఏపిఎం వీరయ్యతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని,దాన్యం తడువకుండా ఉండేందుకుగాను టార్పాలిన్లను కేంద్రాల్లో ఇస్తారని వాటితో దాన్యం తడువకుండా రక్షించుకోవాలని సూచించారు.రైతులకు తాలు తరుగు పేరిట రైతులను ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవిన్యు,ఐకేపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు అండగా నిలవాలి

<u>తొర్రూరు,మే 18,ప్రభాతవార్త</u>



పేదలకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ కోరారు.మండలంలోని హరిపిరాల గ్రామ శివారులో ఉన్న కాశి గూడెంకు చెందిన షేక్ ఖాసిం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి,పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయంతో పాటు,50 కేజీల బియ్యాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ మృతుడు కరీంకు ఆర్థిక స్తోమత తేకపోవడం వల్ల సరైన వైద్యం అందకపోవడంతో మృతి చెందడం బాధాకమన్నారు.ఆయన కటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు.ప్రతి ఒక్కరూ సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి పేదలకు అండగా నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెవిటి సధాకర్,కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు తోట అశోక్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ గద్దల పరుశురాం,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి : జడ్జి మట్ట సరిత

<u>పెద్దవంగర,మే 18,ప్రభాతవార్త</u>



రాజ్యాంగంలో ఉన్న చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తొర్రూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మట్ట సరిత అన్నారు. శనివారం మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు బానిసై తప్పుదారి పట్టకుండా తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. అదేవిధంగా భూసమస్యలు వాటి పరిష్కార మార్గాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సదస్సులో బార్ కౌన్సిల్ అధ్యక్షుడు ప్రవీణ్‌రాజ్, న్యాయవాదులు, స్థానిక ఎస్సై మహేష్, పంచాయతీ కార్యదర్శులు వెంకన్న, శివరాత్రి మురళి, నెమరుగొమ్ముల ప్రవీణ్‌రావు, ముత్తినేని శ్రీనివాస్, మల్లికార్జునచారి, మల్లేష్, రమేష్, యాకన్న, అనిల్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు కష్టసుఖాల్లో అండగా ఉంటాం : కాంగ్రెస్

### మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

<u>నెల్లికుదురు, మే 18, ప్రభాతవార్త</u>



కార్యకర్తల కష్టసుఖాల్లో కాంగ్రేస్ పార్టీ అండగా ఉంటుందని బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు యాదవరెడ్డి అన్నారు.మండల కేంద్రానికి చెందిన కాంగ్రేస్ పార్టీ కిసాన్‌సెల్ మండల అధ్యక్షులు సలుగు పూర్ణచందర్ శుక్రవారం అకాల మృతి చెందటంతో శనివారం పార్టీ మండల,గ్రామ పార్టీ నాయకులతో కలిసి మృతుని కుటుంబాన్ని నరామర్శించి,ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసిన అనంతరం రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్‌గౌడ్,వర్కింగ్ అధ్యక్షులు కుమ్మరికుంట్ల మౌనేందర్,నెల్లికుదురు నట్టణశాఖ అధ్యక్షులు రత్నపురం యాకయ్య,ఆకుల నాగయ్య,పులి నర్సయ్య,బొల్లు లింగమూర్తి, ఆకుల కోంరెల్లీ,నర్సయ్య,మద్ది క్రిష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పశువైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ

<u>చిన్నగూడూరు,మే 18,ప్రభాతవార్త</u>



మండలకేంద్రంలోని పశువైద్య శాలను శనివారం జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భం గా రికార్డులను పరిశీలిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాల సీజన్ వస్తున్నందున ముందస్తుగా పశువులకు సంబందించిన టీకాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అదేవిధంగా వైద్యులు నిరంతరం రైతులకు, గొర్రెల కాపరులకు అందుబాటులో ఉండాలన్నారు. ఆయన వెట చిన్నగూడూరు పశువైద్యశాల డాక్టర్ లక్ష్మి ఉన్నారు.

# ఘనంగా వాసవిమాత జయంతి



ఏటూర్‌నాగారం, మే 18, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవిమాత జయంతి ఉత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణ ప్రాంగణంలో వాసవి మాతకు ఉదయం అర్చకులు యల్లాప్రగడ మణిశర్మ ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు తమ ఆరాధ్యదైవమైన వాసవిమాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వాసవిమాత అష్టోత్తర శతనామా వళి, కుంకుమ అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం శ్రీ లలితా పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహిళా మణులు అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించి ప్రత్యేక జ్యోతులతో మంగళహారతులు సమర్పించి అమ్మవారి దివ్య ఆశీస్సులు తమపై ఎల్లవేళలా ఉండాలని ప్రార్థించారు. అనంతరం అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆర్యవైశ్యులు సామూహికంగా అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు బచ్చు సతీష్ కుమార్,ప్రధాన కార్యదర్శి గంజి రమేష్,కోశాధికారి గుంత రమేష్, ములుగుజిల్లా ఉపాధ్యక్షులు బొల్నాని గౌరి శంకర్, బచ్చు సత్యనారాయణ, నూకా ప్రభాకర్, వెలగందుల మాధవ్, గంజి స్వామి, మలుగూరి ప్రసాద్, గంజి సాంబశివరావు, దుర్గేష్, చందు, శివశంకర్, మదుగూరి శ్రీనివాస్, రామకృష్ణ, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా వాసవిమాత జయంతి విశేష పూజలందుకున్న వాసవిమాత**



## తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించాలి



ఆలేరు ప్రభాతవార్త:

నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రశ్నించే గొంతుకు తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆలేరు కురుమ ప్రధాన కార్యదర్శి జూకంటి రమేష్, సహాయ కార్యదర్శి పెరవు శ్రీశైలంలు అన్నారు. శనివారం తీన్మార్ మల్లన్న నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంకు హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కష్ట కాలంలో సామాన్య ప్రజలను విద్యార్థులను అన్ని విధాలా ఆదుకున్న ప్రజా సేవకుడు తీన్మార్ మాల్లన్న అని కొనియాడారు. తనకున్న యావదాస్తిని సైతం ప్రభుత్వంకు ఇచ్చిన ఏకైక నాయకుడు మల్లన్న మాత్రమేనన్నారు. నిరుద్యోగులకు ప్రభుత్వ పరంగా ఉద్యోగాలు కల్పించచేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితే నేరుగా మాట్లాడి చొరవ తీసుకుంటాడని పేర్కొన్నారు. సమస్యలన్నీ పరిష్కారం కావాలంటే పట్ట బద్రులైన విద్యార్థులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో పనిచేసే పట్ట బద్రులందరూ కలిసి తీన్మార్ మల్లన్నకు ఒకటో ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కుక్కల కొకలకొండ మనోజ్, ఆంజనేయులు, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు

ఆలేరు ప్రభాతవార్త:

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు పురస్కరించుకొని, శనివారం పట్టణ కేంద్రంలో స్థానిక శివాలయంలో సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పంచామృత అభిషేకాలు, కుంకుమార్చనలు విశేష పూజలు, వైశ్యులందరూ అమ్మవారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ యాదాద్రి భవన జిల్లా అధ్యక్షుడు సారాబు సంతోష్ కుమార్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సముద్రాల కల్పన, ఆలేరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అయిత వెంకటేష్, మురారి శెట్టి రాజేశ్వర్, బెల్దే వెంకటయ్య, సముద్రాల శ్రీనివాస్, సొల్లేటి ప్రతాప్, సొల్లేటి నాగయ్య, సముద్రాల శ్రీధర్, సముద్రాల రవి, ప్రొద్దుటూరు మల్లికార్జున్, తోట ప్రశాంత్, వచ్చు మనికంట, బెల్దే సంతోష్, మురారి శెట్టి వెంకటేష్, మురారిశెట్టి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రిలో స్వామివారి నృసింహ జయంతి ఉత్సవాలు



యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయంలో ఈనెల 20వ తారీకు సోమవారం నుండి 22వ తారీకు బుధవారం వరకు మూడు రోజులు స్వామివారి ప్రధానాలయం, అనుబంధ ఆలయం పాత లక్ష్మీనరసింహ స్వామివారి దేవాలయం పాతగుట్ట, యోగానంద లక్ష్మి నరసింహ స్వామి వారి దేవాలయం దబ్బగుంటపల్లిలో స్వామివారి నృసింహ జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించబోతున్నట్టుగా ఆలయ ఈవో భాస్కర్‌రావు తెలిపారు. స్వామివారి జయంతి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకునే విధంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టుగా ఆలయ ఈవో తెలిపారు.. ఈ కైంకర్యాల్లో భాగంగా 20వ తారీకు సోమవారం స్వస్తివాచనము, విశ్వక్సేన పూజ, పుణ్యావచనము, రుత్విక్ వరణం, లక్ష కుంకుమార్చన, తిరు వెంకటపతి అలంకార సేవతో ప్రారంభమై 22 తారీకు బుధవారం మూల వస్త్ర హవనములు, మహా పూర్ణాహుతి, కలశాభిషేకము, సాయంకాలం నృసింహ జయంతి, నరసింహ ఆవిర్భావం మహా నివేదన, తీర్థ ప్రసాద గోష్టితో జయంతి ఉత్సవాలు ముగియనున్నట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు పొందవలసిందిగా ఆలయ ఈవో భాస్కరరావు కోరారు.

## ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు

గుండాల ప్రభాతవార్త:

ఆర్యవైశ్య ఆరాధ్య దైవమైన శ్రీ వాసవి మాత జయంతిని పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలోని గ్రంధాలయ ఆవరణలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి మాత్ర చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు బజ్జూరి నాగరాజు, అల్ట్రా డైరెక్టర్ ఇమ్మడి దశరధ, గట్టు సత్యనారాయణ, బుక్క బాలరాజు, కొత్త రమేష్, బుక్క యాదగిరి, కొత్త గణేష్, బుక్క సుధాకర్, శ్యామ్ శెట్టి శ్రీనివాస్, తాడిశెట్టి లింగమూర్తి, కొత్త సంతు, బుక్క చందు, బజ్జూరి కిరణన, శ్యామ్ శెట్టి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

శనివారం వాసవి నిత్యాన్నదాన సత్రము, వృద్ధాశ్రమం ట్రస్ట్ సురేంద్రపురి నందు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉదయం శ్రీ అమ్మవారి మూలవిరాట్ విశేష పంచామృత అభిషేకాలు సామూహిక కుంకుమార్చన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్రం వ్యవస్థాపక అధ్యక్షులు ఐతరాములు, ప్రధాన కార్యదర్శి ఇరుకుల రామకృష్ణ, కోశాధికారి బీల విజయ్ కుమార్, ట్రస్టీలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో హనుమాన్ మాలాధారణ భక్తుల సాముహిక భజన, అన్నప్రసాద కార్యక్రమం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శనివారం హనుమాన్ మాల ధారణ భఖ్తులు సామూహిక భజన, ప్రత్యేక పూజలు, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. శ్రీ పుల్లూరు అనం తలక్ష్మి ఫౌండేషన్ ఛైర్మన్ పుల్లూరు నాగబూషణం చిన్న కుమారుడు, ఎస్సీ గ్రూప్స్ బిల్డర్ డెవలపర్స్ ఎండి.పుల్లూరు ఉపేందర్ గుప్తా సహకారంతో హనుమాన్ మాలా ధారణ భక్తులకు అన్నప్రసాద వితరణ బిక్ష కార్యక్రమాన్ని నిర్వ హించారు. సుమారు వందమంది వివిధ గ్రామాలకు చెందిన హనుమాన్ భక్తులు ఈ పూజలో పాల్గొన్నారు. మొదటగా సావ ూహికంగా భజనలు చేసి భక్తి గీతాలతో శ్రీ స్వామివారిని కొలిచారు. సిద్దిపేటకు చెందిన గందె శ్రీనివాస్ శ్రీ స్వామివారికి నైవేద్య సమర్పణ చేసి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ట్రస్ట్, అభివృద్ధి సేవ కమిటీ సభ్యులు హనుమాన్ మాల ధారణ భక్తులకు అన్న ప్రసాద వితరణ బిక్షా కార్యక్రమాన్ని చేపట్టారు. బెజుగం రాజేశ్వర్, ఠాకూర్ స్వరన్ పాల్ సింగ్, బుడమ సత్యనారాయణ, నంగునూరు రాజేశ్వర్, బెజుగం శ్రీనివాసులు, నాళ్ల శేఖర్, పెద్ది సంతోష్, బెజుగం శేఖర్, గంగిశెట్టి రాజు, సోమసాని చంద్రం, చిన్నం చంద్రశేఖర్, కోనూరు బిక్షపతి తదితరులు ఉన్నారు. అనంతరం హనుమాన్ భక్తులు మాట్లాడుతూ.. కార్యక్రమం సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారని అభినందనలు తెలియజేశారు.



## గొట్టిపర్తి వాసవి మాత ఆలయంలో భక్తుల ప్రత్యేక పూజలు

తుంగతుర్తి, మే 18 ప్రభాతవార్త:

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ మాత జయంతిని పురస్కరించుకని శనివారం రోజున మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలోని ఆలయంలో ఆర్యవైశ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ అమ్మవారిని పూజించిన వారికి సకల ఐశ్వర్య సుఖాలు పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంల ఆర్యవైశ్యుల శంకరయ్య, గుమ్మడవెల్లి సోమన్న, గుండా రమేష్, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టిఎస్ స్థానంలో టిజిగా మార్పు

మొదటి పేజి తరువాయి :

ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర అబ్రివేషన్స్ సూచించే టిఎస్ స్థానంలో టిజిని వినియోగించేందుకు కేంద్రం అనుమతిస్తూ గెజిట్ జారీ చేసినట్లు తెలిపారు. మార్చి నెలలో వాహనాలు రిజిస్ట్రేషన్ కు సంబంధించిన అనుమతులు రాగా, తాజాగా అన్ని ప్రభుత్వ వ్యవహారాల్లో టిఎస్ కు బదులుగా టిజిని వినియోగించేందుకు అనుమతి జారీ చేసినట్లు తెలిపారు. ఈ మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంస్థలు, పిఎస్‌యులు, ఏజెన్సీల పేర్లు ముందు టిఎస్ కు బదులు టిజిగా మార్చాలని ఆదేశించారు. ఉదాహారణకు టిఎస్ఎన్పిడిసిల్ పేరును ఇకనుండి టిజిఎన్పిడిసిఎల్ గాను ,టిఎస్ ఆర్టీసి పేరును టిజిఆర్టీసిగా మార్చాలని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు శనివారం సర్క్యులర్ జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని పబ్లిక్ సెక్టార్ యూనిట్లు, ఏజెన్సీలు, స్వయం ప్రతిపత్తి గల సంస్థలు, ప్రభుత్వ సంస్థలన్నీ ఇకపై వాటి పేర్లను టిజితో ప్రారంభ



మయ్యేలా మార్చుకోవాలని ఆయన సూచించారు. లెటర్ హెడ్లు, రిపోర్టులు, నోటిఫికేషన్లు, అధికారిక వెబ్ సైట్లు, ఆన్లైన్ ప్లాట్ ఫార్మ్లు, పాలసీ పేపర్లు, జీవోలు, ఇతర అధికారిక కమ్యూనికేషన్లన్నింటిపై టిఎస్ స్థానంలో టిజిగా మార్చాలని ఆయన పేర్కొన్నారు. శాఖల ద్వారా భవిష్యత్తులో నిర్వహించే ఉత్తర, ప్రత్యు త్తరాలలో టిఎస్ కు బదులుగా టిజిని ముద్రించాలని ఆయన సూచిం చారు. ఈ మేరకు తీసుకున్న చర్యలపై ఈ నెల 25వ తేదిలోపు అన్ని శాఖల అధికారులు నివేదికలు పంపాలని, అట్టి నివేధికలు క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదికలు పంపనున్నట్లు ఆయన అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.

# ప్రభుత్వ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**- ఇంటర్మీడియట్, ఎస్ఎస్‌సి అడ్వాన్స్ సప్లమెంటరీ, గ్రూప్ I ప్రిలిమ్స్ పరిక్షలపై సమీక్ష**

**- జిల్లా అధికారులు, అదనపు కలెక్టర్‌తో కలిసి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సమావేశం**

*వరంగల్ కలెక్టరేట్, మే 18, ప్రభాతవార్త :*



రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ప్రభుత్వ పరీక్షల నిర్వహణకు పక్కడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలసి గ్రూప్ 1 ప్రిలిమ్స్, ఇంటర్మీడియట్, ఎస్ఎస్‌సి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణ, ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...జూన్ 9వ తేదీన ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.00 వరకు టిపిఎస్సి నిర్వ హించ నున్న గ్రూప్ 1 పరీక్ష ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా పకడ్బంది ఏర్పాట్లను చేపట్టాలని సూచించారు. 17 కేంద్రాల్లో 9168 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారని, డిపార్ట్‌మెంటల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, రూట్ అధికారులు, ఇన్విజిలెటర్లను నియమించాలని సూచించారు. ప్రతి కేంద్రం సీసీ కెమెరా నిఘాలో ఉంటుందని, ఈ సారి బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టిన నేపధ్యంలో ప్రతి కేంద్రంలో ఇద్దరు ఇన్విజిలేటర్లకు శిక్షణ ఇవ్వాలని తెలిపారు. అదేవిధంగా ఈ నెల 24 నుండి జరిగే ఇంటర్మీడియట్, అడ్వాన్స్ సప్లమెంటరీ, జూన్ 3 నుండి జరిగే ఎస్ఎస్‌సి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలకు కూడా పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు 17 కేంద్రాల్లో, ఎస్ఎస్‌సి పరీక్షలు రెండు కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని, ఆయా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని, నిరంతర విద్యుత్ ఉండాలని, వికలాంగుల కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు సౌకరానయలను కల్పించాలని, స్ట్రాంగ్ రూం నుంచి పరీక్షా కేంద్రానికి తిరిగి పరీక్షా కేంద్రం నుంచి స్ట్రాంగ్ రూంకు ఎగ్జామ్ మెటీరియల్ తరలించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో డిసిపి రవీందర్, ఆర్డీఓ సిదం దత్తు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవ రావు, ఎన్ పిడిసిఎల్ ఎస్సి మధుసూదన్, గ్రూప్ 1 పరీక్షల జిల్లా సమన్వయకర్త చంద్రమౌళి, విద్యుత్, వైద్య ఆరోగ్య, తపాల, పోలీస్, టిఎస్ ఆర్టీసీ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

**- జిల్లాకలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ఈనెల 27వ తేదీన జరగనున్న వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్‌ను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. శనివారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నిర్వహణ, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ విధానంపై సెక్టార్ అధికారులు, పీఓలు, ఏపీఓలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈసందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలో గ్రాడ్యుయేట్ ఓటర్లు 23,419మంది ఉన్నారన్నారు. ఇందులో పురుష ఓటర్లు 14,915మంది ఉండగా, మహిళ ఓటర్లు 8,503మంది కాగా, ఇతరులు ఒకటిగా నమోదైనట్లు తెలిపారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు గాను జనగామ, స్టేషన్ ఘన్‌పూర్ డివిజన్‌ల పరిధిలో 27పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశా మని వివరించారు. పోలింగ్‌కు రెండురోజుల ముందు ఈనెల 25వ తేదీన సెక్టార్ అధికారులు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే పోలింగ్ కేంద్రాల్లో ర్యాంపు, విద్యుత్, ఫర్నీచర్ తదితర మౌలిక వసతులను సరిచూసుకోవాలన్నారు. పోలింగ్ రోజున ఈనెల 27న ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరగనున్నట్లు



పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, ఓటర్లు బ్యాలెట్ బాక్స్‌లలో బ్యాలెట్ పేపర్‌తో ఓటువేస్తున్నందున నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల నియమ నిబంధనలను పాటించాలని అధికారులకు సూచించారు. పోలింగ్ విధులు నిర్వహించే అధికారులకు మాత్రమే పోస్టల్ బ్యాలెట్ ఇవ్వడం జరుగుతుందని, కలెక్టర్ కార్యాల యంలోనే ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని, పోస్టల్ బ్యాల ెట్‌లను స్వీకరిస్తామని తెలిపారు. అంతకుముందు పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ విధానంపై సెక్టార్ అధికారులు, పీఓలు, ఏపీఓలు, ఓపీఓలకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. ఈ అవ గాహన కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారులు, జడ్పీ సీఈవో అనిల్ కుమార్, జన గామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు దేవరాయి కొమురయ్య, డీఎస్ వెంకన్న, సెక్టార్ అధికారులు, పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు పాల్గొ న్నారు.

# ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

**-అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన సొసైటీ వైస్ చైర్మన్, డైరెక్టర్లు**

*మల్హర్‌రావు, మే 18, ప్రభాతవార్త*



మండలంలోని శుక్రవారం మధ్యాహ్నం కురిసిన అకాల వర్షానికి కోనుగోలు కేంద్రాల్లో తడిసిన వరి ధాన్యాన్ని శనివారం ఉదయం రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు తాడిచెర్ల సొసైటి వైస్ చైర్మన్ మల్కా సూర్యప్రకాష్‌రావు మరియు డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, ఒన్న తిరుపతిరావు, బానోతు సమ్మక్క మరియు కాంగ్రెస్ నాయకులతో కలిసి కొనుగోలు కేంద్రాలను పరిశీలించి, రైతులు ధైర్యంగా ఉండాలని, ధాన్యం తడిసిని, రంగు మారిన గాని చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులకు భరోసా కల్పించారు. రైతు సోదరులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని వారు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బానోతు కిషణ్ నాయక్, రాగం ఐలయ్య, రైతులు ఎండి రాజ్, తమ్మిశెట్టి అశోక్, గంధం సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టులకు భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

**- భూ సేకరణ పై సంబందిత అధికారులతో సమీక్ష**

**- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

*వరంగల్ కలెక్టరేట్, మే 18, ప్రభాతవార్త :*



జిల్లాలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ ప్రక్రియను వేగవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులకు ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఇన్నర్ రింగ్ రోడ్, నేషనల్ హైవే, రైల్వే, ఇరిగేషన్ ప్రాజెక్టుల భూ సేకరణ పై సంబందిత అధికారులతో కలెక్టర్ సమీక్షించి మాట్లాడుతూ జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రాజెక్టుల పనులు త్వరితగితిన పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని, ప్రాజెక్టుల వారిగా భూ సేకరణ పూర్తి చేసి అవార్డు పాస్ చేసిన రైతులకు చెల్లించిన, చెల్లించాల్సిన పరిహారం వివ రాలను అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, డిఆర్ఓ శ్రీనివాస్,క అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యా రాణి, ఆర్డీవోలు సిదం దత్తు, కృష్ణావేణి, కుడా పిఓ అజిత్ రెడ్డి, టిజిఐఐసి జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్, ఐఆర్‌ఆర్‌ఆర్, ఇరిగేషన్ రైల్వే, నేషనల్ హైవే, అధికారులు, తహశీలార్ధర్లు సంబంధిత శాఖల అధి కారులు తది తరులు పాల్గొన్నారు.

# ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలను పకడ్భందీగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ సిక్తాప్నాయక్**

*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:*

ఈనెల 24వ తేది నుండి 30వ తేది వరకు జరుగనున్న ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని హనుమకొండ జిల్లి కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షల నిర్వాహణపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత, పర్యవేక్షణ ఉండాలన్నారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన చరనయలు తీసుకోవాలన్నారు. అన్ని శాఖల అధికారులు పరీక్షల నిర్వాహణకు సమన్వ యంతో చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, వెంకట్‌రెడ్డి, డీసీపీ రవీందర్, ఆర్డీవోలు వెంకటేష్, డాక్టర్ కే.నారాయణ, జిల్లా ఇంటీర్మియట్ విద్యాశాఖ అధికారి గోపాల్, డీఎంహెచ్‌వో డా.సాంబశివరావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

